వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 03 జనవరి 2023

## వైభవోపేతంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర కళ్యాణోత్సవం



రాయచోటి టౌన్.జనవరి 02 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు సోమవారం ఉదయం నుంచే స్వామి వారికి పూజలు, హోమాలు, కళ్యాణోత్సవం నిర్వహించారు. ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాలలో వైసిపి సీనియర్ నాయకులు,మున్సిపల్ వైస్‌చైర్మన్ దశరధరామిరెడ్డి, సతీమణి పోలంరెడ్డి విజయలు సతీ సమేతంగా పాల్గొన్నారు. వీరికి ఆలయ కమిటి సభ్యులు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన కళ్యాణోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.కళ్యాణోత్సవం అనంతరం భక్తులు ఉత్తర ద్వారం ద్వారా వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.

## అసిస్టెంట్ కమీషనర్ స్టేట్ టాక్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన స్వర్ణలత

రాయచోటి.జనవరి 02 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా కేంద్రమయిన రాయచోటి పట్టణంలో ప్రభుత్వ అన్ని శాఖల జిల్లా కార్యాలయాలు తరలి రావడంతో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రాయచోటిలో అసిస్టెంట్ కమీషనర్ స్టేట్ టాక్స్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని ఎసియస్‌టి యం.స్వర్ణలత అన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రమయిన రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీ సాయిబాబా గుడి పక్కన అసిస్టెంట్ కమీషనర్ స్టేట్ టాక్స్ కార్యాలయాన్ని సోమవారం ఆమె ఏసిటి నారాయణరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలోనే వ్యాపారస్తులందరికి రాయచోటి కార్యాలయం నుంచి జిఎస్‌టి సేవా కార్యక్రమాలు అందిస్తామన్నారు. రాజంపేటలో ఉన్న ఈ కార్యాలయం రాయచోటి పట్టణానికి తగిలి రావడంతో స్థానిక పలువురు జిఎస్‌టి ఖాతాదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రారంభోత్సవంలో అన్నమయ్య జిల్లా ఆడిటర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.ఆంజనేయులు, ఆడిటర్ మన్సూర్ అలీఖాన్, జిఎస్‌టిఓలు కృష్ణమోహన్‌రెడ్డి, కవిత, ఎఈవో కరీముల్లాబాష, స్థానిక ఆడిటర్‌లు రెడ్డిబాష, శివప్రసాద్, నాయక్, రైస్ అహ్మద్, చంద్రశేఖర్‌రాజు, జక్రియబాష, తదితరులు పాల్గొన్నారు.

# నెలకోబిల్లు...గుండె గుబేలు..!

- మీటర్ చూడకుండానే విద్యుత్ బిల్లులు జారీ
- కొన్ని చోట్ల రీడింగ్ నమోదులో జాప్యం
- స్లాబులు మారీ రెండింతల బిల్లులు
- లబోదిబోమంటున్న గృహ వినియోగదారులు



పీలేరు, జనవరి 2 ప్రభాతవార్త :

ప్రస్తుతం పీలేరులో లక్షలాది గృహ, వాణిజ్య విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటికి ప్రతినెలా నిర్ధిష్ట తేది(30రోజుల)కి మీటర్ రీడింగ్ నమోదు చేయాలి. కానీ అధికారులు పర్యవేక్షణాలోపం, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల రెండు లేక నాలుగు రోజులు ఆలస్యంగా మీటర్ రీడింగ్ నమోదు చేస్తున్నారు. స్లాబ్‌రేట్లు మారిపోయి విద్యుత్ బిలులు రెట్టింపు స్థాయిలో జారీ అవుతుండడంతో వినియోగదారులు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడడమే కాకుండా వినియోగదారులు నోరెల్ల బెడుతున్నాడు...పీలేరు పట్టణంలో విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇష్టారాజ్యంగా మీటర్ చూడకుండానే బిల్లులు వేయడం, లేదా రోజులు పెంచి బిల్లు తీసి వేలకు వేలు వసూలు చేస్తున్నారు. కొన్ని చోట్ల వినియోగదారుడు ఖర్చుచేయని విద్యుత్‌కు కూడా ముందే బిల్లు వసూలు చేస్తున్నారన్న విమర్శలు. విద్యుత్ రీడర్లు ఆలస్యంగా యూనిట్లను రీడ్ చేస్తుండడంతో యూనిట్లు పెరిగి స్లాబ్‌లో తేడా వస్తొంది. దీనిపై వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా అర్జీదారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల పట్టణంలో ప్రతినెల 10వ తేది రీడింగ్ ఇచ్చేవారని అప్పుడు నెలకు రూ.200వచ్చేదని అయితే గత రెండు నెలలుగా ప్రతినెలా 15వ తేది రీడింగ్ చేసి ఇస్తున్నారని దీంతో రూ.350లు వస్తుండంతో వినియోగదారులు పెద్దమొత్తంలో కట్టాలంటే డబ్బులు లేక బిల్లు కట్టాల్సిన సమయం కన్నా లేటుఫీజుతో కట్టుకోవాల్సి వస్తున్నట్లు తెలిపారు. అదే బిల్లు ఒక్క రూ.400లు వస్తే రెండవ నెల రూ.600లు, మూడవ నెలకు రూ.1100లు వచ్చినట్లు చెబుతున్నారు. ఇలా పొంతన లేకుండా ప్రతి బిల్లులోనూ తేడా వస్తున్నట్లు తెలుస్తొంది. వ్యాపార, వాణిజ్య సంస్థలకు సంబంధించిన బిల్లుల్లోనూ తేడాలు కనిపిస్తున్నాయి. కమర్షియల్ కేటగిరిలో విద్యుత్ కనెక్షన్లు తీసుకున్నప్పటికి ఫిక్స్‌డ్ చార్జీలు మారుతూ వస్తున్నాయి. బిల్లు ఎందుకు పెరుగుతోందన్న దానికి అధికారుల వద్ద సరైన సమాధానం లేదు. బిల్లు సమయం దాటిపోయి రెండు రోజుల అయితే కట్ చేస్తామని వినియోగదారుని వద్దకు గుంపులు, గుంపులుగా వచ్చే అధికారులు వినియోగదారుడు సమస్యపై వెలితే స్పందించకపోవడం విడ్డూరంగా ఉంది. బిల్లులు రీడింగ్ కాంట్రాక్టర్లకు వదిలివేయడంతో వారు ఇష్టారాజ్యాంగా వ్యవహిరస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. విద్యుత్ అధికారుల నిఘాలోపం వల్లే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని తెలుస్తొంది. విద్యుత్ చౌర్యం, లైన్‌మెన్ ఇతర నష్టాలను బిల్లులు చెల్లించే వినియోగదారులపై రుద్దుతున్నట్లు ఆరోపణలున్నాయి. స్లాబ్‌రేట్ మార్చి బిల్లులు రెట్టింపు స్థాయిలో జారీ చేసి వందశాతం రెవెన్యూ కలెక్షన్ నమోదైనట్లు రికార్డుల్లో చూపిస్తుండడం కొసమెరుపు. డిస్కంలో విద్యుత్ బిల్లింగ్ ఇదివరకు టెలిస్కోపిక్ పద్దతి అమల్లో ఉండేది. విద్యుత్ వినియోగం స్లాబుల వారీగా యూనిట్లు ధరలు ఉండేవి. బిల్లు ఎప్పుడు తీసినా వినియోగదారుడికి పెద్దగా భారం అయ్యేదికాదు. ఆదాయం పెంచుకునేందుకు డిస్కం గత కొన్నేళ్ళుగా నాన్‌టెలిస్కోపిక్ పద్దతిని అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం విద్యుత్ వినియోగం అధిక స్లాబ్‌లోని దరలనే లెక్కకడుతున్నారు. దీంతో బిల్లింగ్ నెలరోజులు దాటిందంటే వినియోగదారుల స్లాబ్‌లు మారిపోతున్నాయి. దీనిపై వినియోగదారులు విద్యుత్ వినియోగదారులు పరిష్కారాల మేదిక (సిజిఆర్ఎఫ్)కు చాలాసార్లు ఫిర్యాదు చేశారు. డిస్కిం సిబ్బంది ఆలస్యంగా వస్తే అందుకు జేబుకు భారం పడుతుందని నాన్‌టెలిస్కోపిక్ ఎత్తివేయాలని కోరుతున్నారు.

## భక్తులతో కిక్కిరిసిన కోదండరామలయం

### ఘనంగా ముక్కోటిఏకాదశి వేడుకలు

### కోదండరామస్వామి సన్నిదిలో జిల్లా కలెక్టర్

ఒంటిమిట్ట, జనవరి2 ప్రబాతవార్త:

స్దానిక కోదండరామస్వామి ఆలయం సోమవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. ముక్కోటి ఏకాదశి సందర్బంగా ఆలయం భక్తులతో నిండిపోయింది. ముక్కోటి సందర్బంగా శ్రీరాముదు భక్తులకు ఉత్తర ద్వారా గుండా దర్శనం ఇచ్చారు. సోమవారం ఉదయ ం మూల విరాట్‌లకు అభిషేక ం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్స వ మూర్తులను గరుడ వాహనంపై ఆశీలను చేసి ఉత్తర ద్వాం వద్ద నిలిపారు. సోమవారం తెల్లవారుజామునుంచే భక్తులు స్వామిని ఉత్తర ద్వారాగుండా దర్శనం చేసుకోవాలని బారులు తీరారు. తెల్లవారుజామునుంచే భక్తులు బారులు తీరారు. ఉదయ ం 5 గంటలకు భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం కల్పించారు. ముక్కోటి ఏకదశి సందర్బంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పూలతో ఆలంకించారు. వివిదరకాల పూలతో ఆలయాన్ని ఆలంకరించారు. వివిద రాష్ట్ర లనుంచి భక్తులు విచ్చేసి కోదండరామున్ని దర్శించుకున్నారు. భక్తుల కు ప్రసాదాలు పంపిణి చేశారు. ఉదయ ం 9 గంటలకు ఉత్తరద్వారాంలోవున్న శ్రీరామునికి గ్రామొత్స వ ంనిర్వహించా రు. గ్రామ పురవీదుల్లో కోదండరాముదు విహరించారు.. ఈ సందర్బంగా భక్తులు స్వామి వారికి కాయకర్పుం సమర్పిం చారు.



**కోదండరాముని సన్నిదిలోకలెక్టర్ విజయరామరాజు**

స్దానిక కోదండరామాలయాన్ని జిల్లా కలెక్టర్ విజయ రామరాజు సందర్శించారు. సోమవారం తెల్లవారుజామునే స్వామి వారిని దర్శింకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తరద్వారా గుండా ఆలయంలోని వెళ్ళి కోదండరామున్నిదర్శించుకున్నారు. ఈసందర్బంగా కలెక్టర్‌కు ఆర్చకులు పూర్ణ కంభంతో స్వాగతం పలికి ఆలయ మర్యాదలుచేశారు. స్వామి వారికి దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ నటేష్‌బాబు, సిఐ పురుషోత్తం రాజు, ఆలయ ఆదికారులు పాల్గోన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్బంగా ఎలాంటి సంఘటనలు జరగ కుండా సిఐ పురుషోత్తంరాజు ఆద్వర్యంలో యస్ఐ మదుసూదన్‌రావు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

# అవ్వా తాతల ముఖంలో చిరునవ్వులే ధ్యేయం

## ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాష

కడప, జనవరి 2 ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అవ్వ తాతల ముఖంలో చిరునవ్వులే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష అన్నారు. సోమవారం స్థానిక 11వ డివిజన్ పరిధి మృత్యుంజయ కుంట శివాలయం వద్ద కార్పొరేటర్ కే శ్రీ లలిత, ఇంచార్జ్ కే విజయభాస్కర్ వర్మ, 27 వ డివిజన్ పరిధి గౌస్ నగర్ అమీర్ హాల్ వద్ద కార్పొరేటర్ జహీర్, 37 వ డివిజన్ పరిధి అగాడి వీడి లో కార్పొరేటర్ సమ్మెట వాణి, ఇంచార్జ్ బసవరాజు, 40వ డివిజన్ పరిధి బిల్టప్ వద్ద కార్పొరేటర్ బాల స్వామి రెడ్డి ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో వైయస్సార్ పింఛన్ కానుక కార్యక్రమాన్ని నిర్వహించి లబ్దిదారులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్ భాష చేతుల మీదుగా పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేయడం జరిగింది.సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ప్రజలందరికీ మాట ఇచ్చారో రాష్ట్రంలో ఉండే అవ్వతాతలకు, వితంతువులకు, వికలాంగులకందరికి కూడా ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు అనుగుణంగా రూ.3 వేలకు పెన్షన్ మొత్తాన్ని పెంచుకుంటూ పోతామని నూతన సంవత్సర శుభాకాంక్షలతో రూ.2500 లు ఇస్తున్న పెన్షన్ను రూ. 250లు పెంచి రూ.2750లు కు పెంచి రాష్ట్రవ్యాప్తంగా 62 లక్షల కు పైబడి అవ్వాతాతలందరికీ ఇవ్వడం జరుగుతోందని అన్నారు. రాష్ట్రంలో పెన్షన్ల పండగ జరుగుతోందని, ప్రతి నియోజకవర్గంలో పండుగ వాతావరణం లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకే అన్ని నియోజకవర్గాల్లో వాలంటీరు, ప్రజా ప్రతినిధి, నియమించిన కన్వీనర్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన లేఖను లబ్దిదారునికి చదివి వినిపించి రూ.2750లు పెన్షన్ మొత్తాన్ని అందించడం జరుగుతుందని, ఆర్థిక కష్టాలు ఉన్న, కరోనా కష్టాలు ఉన్న, రాష్ట్రానికి రావలసిన ఆదాయం రాకపోయినా, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటకు నెరవేర్చుకోవడం జరిగిందని చెప్పారు. కడప నియోజకవర్గానికి సంబంధించి అన్ని డివిజన్లలో వైయస్సార్ పింఛన్ కానుక కార్యక్రమంలో తానే స్వయంగా పాల్గొని పింఛన్ల పంపిణీని చేయడం జరుగుతోందని తెలిపారు. ఎక్కడికి వెళ్లినా కూడా అవ్వ తాతల ముఖాలలో చిరునవ్వు చూస్తూ ఉంటే ఎంతో ఆనందదాన్ని పొందుతున్నామని, గత ఏ ప్రభుత్వంలో కూడా మేలు జరగలేదని ఒక్క జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే ఇచ్చిన మాట ప్రకారం, ఇచ్చిన మాటను నేర్చుకున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన మనవడిగా అంటున్నారని అంటూ ఇది ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. 11వ డివిజన్ పరిధిలో నరసమ్మ అనే మహిళ తనకు కాలి ఆపరేషన్ జరిగి బెడ్ రెస్ట్ లో ఉన్నానని, అలాగే 27వ డివిజన్ పరిధిలో అన్వర్ అనే వ్యక్తి తన ఇల్లు పూర్తిగా కాలిపోయిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వారికి తెలుపగా ఒక్కొక్కరికి రూ. 10వేల చొప్పున రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ భాష తన సొంత డబ్బులను అందజేశారు.లిఅలాగే 28, 29, 45 డివిజన్ పరిధిలలో కూడా వైయస్సార్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ భాష నిర్వహించి పింఛన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కడప మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా, 11వ డివిజన్ కార్పొరేటర్ కే శ్రీ లలిత, ఇంచార్జ్ కే విజయభాస్కర్ వర్మ, 27 వ డివిజన్ కార్పొరేటర్ జహీర్, 37 వ డివిజన్ కార్పొరేటర్ సమ్మెట వాణి, ఇంచార్జ్ బసవరాజు, 40వ డివిజన్ కార్పొరేటర్ బాల స్వామి రెడ్డి,30వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, నాయకులు నారపు రెడ్డి సుబ్బారెడ్డి, ఆర్ ఎస్ ఐ తోట కృష్ణ, మరియమ్మ, జహీర్, సచివాలయ సెక్రెటరీలు, కన్వీనర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలపై హెచ్‌వోడిల పర్యవేక్షణ ఉండాలి

- -అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి
- -స్పందన విజ్ఞప్తులకు శాశ్వత పరిష్కారం చూపండి
- -అర్జీదారులకు అర్ధమయ్యే విధంగా పరిష్కార వేదిక పంపాలి
- -జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.జనవరి 02 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లాలోని వివిధ శాఖలలో ప్రభుత్వ కార్యక్రమాలను సంబందించి ఆయా శాఖల హెచ్‌వోడిల పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో డిఆర్‌వో సత్యనారాయణ, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని హెచ్‌వోడీలు తమ పరిధిలో జరిగే కార్యక్రమాలకు సంబందించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. ప్రజలు ఎన్నో ప్రయాసలు కోర్చి తమ సమస్యలను పరిష్కారం కోసం స్పందన కార్యక్రమానికి వస్తుంటారన్నారు. అర్జీదారులను పదేపదే కార్యాలయాల చుట్టు తిప్పుకోకుండా వీలైనంత త్వరగా సమస్యల పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారుల సమస్యలను సంబందిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేపట్టి బాధితుల సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలన్నారు. కెవి పల్లి మండలం కొత్తపల్లికు చెందిన సి.వెంకటేశ్వరరెడ్డి తాను ఇంటర్ వరకు చదివానని తనకు ఉపాధి కల్పించాలని కలెక్టర్‌కు అర్జీ సమరి ్పంచారు. రాజంపేట మండలం రామ్‌నగర్‌కు చెందిన ఎస్.జాఫర్ హుసేన్ తనకు వృద్యాప్య పింఛన్ మంజూరు చేయించాలని స్పందనలో అర్జీ సమర్పించారు. ఇలా సుండుపల్లి కి చెందిన వెంకట స్వామి సర్వే నంబర్ 126/7లో 55 సెంట్లు తన భూమి ఇతరులు ఆక్రమించుకున్నారని ఈ సమస్యపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని స్పందన కార్యక్రమంలో అర్జీ సమరి ్పంచారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

## అరుణాచల్‌ప్రదేశ్‌పై ఆంధ్ర క్రికెట్ జట్టు భారీ విజయం



కడప కార్పొరేషన్, జనవరి 2, ప్రభాతవార్త:

అరుణాచల్ ప్రదేశ్ జట్టుపై ఆంధ్ర క్రికెట్ జట్టు భారీ విజయం సాధించింది. 111 పరుగుల తేడాతో విజయం సాధించింది. 4 రోజుల మ్యాచ్‌ను 2 రోజులకే ముగించడం విశేషం. కె.మహిప్‌కుమార్ డబుల్ సెంచరీ, టి.వంశీకృష్ణ సెంచరీలతో చెలరేగారు. సోమవారం కడప రిమ్స్ సమీపంలోని వైఎస్‌రాజారెడ్డి ఏసీఏ మైదానంలో కల్నల్ సి.కె.నాయుడు ట్రోఫీ అండర్-25 పురుషుల 4 రోజుల క్రికెట్ మ్యాచ్‌లో అరుణాచల్‌ప్రదేశ్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 24 ఓవర్లలో 40 పరుగులు, 2వ ఇన్నింగ్స్‌లో 72 ఓవర్లకు 218 పరుగులు చేసింది. ఆంధ్ర జట్టు మొదటి రోజు 264 పరుగులు, 2వ రోజు 79.4 ఓవర్లలో 369 పరుగులు ఒక్క వికెట్ నష్టానికి సాధించి డిక్లేర్ చేసింది. ఆంధ్ర జట్టు బౌలింగ్‌లో మహిప్‌కుమార్, ఆంజనేయులు వికెట్లు తీసుకున్నారు. అరుణాచల్‌ప్రదేశ్ జట్టులో నవంజోష్ 66 పరుగులు (165 బంతుల్లో), లిచాన్ జోష్ 43 (98 బంతుల్లో) పరుగులు చేశారు.

## నెమళ్ల పునరుత్పత్తి కేంద్రంపై దృష్టి సారించండి



వార్త V వ పేజీలో

## ప్రభుత్వ గృహనిర్మాణ పనుల్లో వేగవంతం చేయండి

### కలెక్టర్ విజయ్ రామరాజు





కడప, జనవరి 2 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గృహ నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సభాభవన్ లో మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్, హౌసింగ్ పీడి కృష్ణయ్యలతో కలిసి.. జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతి, ప్రాధాన్యత భవన నిర్మాణాల అభివృద్ధి పనులు తదితర అంశాలతో కూడిన ఎజెండాలపై మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి అధికారులతో కలెక్టర్ వి.విజయ రామరాజు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... ప్రధానంగా.. జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని.. ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. లే అవుట్ పూర్తయినవి, గ్రౌండింగ్ స్టార్ట్ అయినవి, మేస్త్రీలతో టై అప్, ఇసుక, ఐరన్, సిమెంట్ మొదలైన మెటీరియల్, ఫైనాన్స్ అసిస్టెన్స్ మొదలైన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి.. నిర్మాణ పనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని.. ఆదేశించారు. జగనన్న గృహనిర్మాణాలలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వక పూర్తి అవగాహనతో లక్ష్యాలను ఆధికమించాలని అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించాలని, వెనకబడితే చర్యలు తప్పవని అన్నారు. బిబిఎల్ స్థాయిలో ఉండేలా చూడాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని పేర్కొన్నారు. గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రతిరోజు సమీక్ష చేయాలన్నారు. జగనన్న కలనీలలో డ్రైనేజీ వ్యవస్థ పై క్షేత్ర స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని నివేదికను పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, హౌసింగ్, అనుబంధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహాశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

## విద్యుత్ శాఖ రూరల్ ఏఈగా యం.చిన్నయ్య బాధ్యతలు

బద్వేలు అర్బన్, జనవరి 02 ప్రభాతవార్త :



బద్వేలు రూరల్ విద్యుత్ శాఖ ఏఈగా సోమవారం యం.చిన్నయ్య బాధ్యతలు చేపట్టారు. గతంలో జేఈగా విధులు నిర్వహిస్తున్న చిన్నయ్య విద్యుత్ శాఖ ఏఈగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారు మాట్లాడుతూ బద్వేలు రూరల్ ప్రాంతంలో ఎక్కడ విద్యుత్ సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ఎక్కడైనా విద్యుత్ వైర్లు వదులుగా ఉన్నా, విద్యుత్ సమస్యలు ఏర్పడినా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించడమే తమ లక్ష్యం అన్నారు.

## జగన్‌కు ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు ప్రజలు ఇదేమి కర్మ అనుకుంటున్నారు..!

### -వచ్చే ఎన్నికలో విజయం టీడిపిదే -ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి.జనవరి 02 ప్రభాతవార్త



వైఎస్సార్‌సిపి కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన రోజు నుంచే రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని రాయచోటి నియోజవకర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో ద్వజమెత్తారు. రాయచోటి పట్టణం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో మన రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమం జరిగింది. జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను రమేష్‌కుమార్‌రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ సందర్బ ంగా వారు మాట్లాడుతూ ఒక్కఛాన్స్ ఇచ్చినందకు జగన్ రాష్ట్రాన్ని అదోగతిపాలు చేస్తున్నారన్నారు. గడపగడపకు కార్యక్రమంలో నాయకులను ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. తాము ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు వెళుతుంటే 2019 ఎన్నికలలో తెలియక జగన్‌పార్టీకి ఓట్లు వేశామని ఇప్పుటు ఇదేం కర్మ అని బాధపడుతున్నామని ప్రజలు అంటున్నారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిశ్రమలు తీసుకురాకపోగా ఉన్న పరిశ్రమలను తుగ్లక్ నిర్ణయాలతో వెళ్లగొడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష, పట్టణ అద్యక్షులు బోనమల ఖాదర్‌వలి, ఆసుపత్రి అభివృద్ధి కమిటి మాజీ చైర్మన్ ఎస్‌కె హుస్సేన్, పట్టణ మైనార్టీ అద్యక్షులు అతావుల్లా, టీడిపి నాయకులు మన్సూర్ జావిద్, జాబీర్, సాయిప్రతాప్, ఇలియాజ్, మహమ్మద్, జాఫర్, షబ్బీర్ అహ్మద్, సయ్యద్ ఫజిల్, సాయి, శివారెడ్డి, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయాభివృద్ధికి సహకరిస్తా

### మాజీ ఎమ్మెల్యే ద్వారకనాధరెడ్డి

గాలివీడు.జనవరి 02 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బ్రాహ్మణవీధి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం తప్పక అందిస్తామని మాజీ ఎమ్మెల్యే ద్వారకనాధరెడ్డి కమిటి సభ్యులకు హామీ ఇచ్చారు. సోమవారం గాలివీడులో పర్యటించిన ఆయన పెద్దూరులో శ్రీవారి ఆలయాన్ని కమిటి సభ్యులతో కలిసి సందర్శించారు. అనంతరం ఎంతో పురాతనమైన శ్రీవారి ఆలయంపై అన్నమయ్య రచనలు, ఆలయ చరిత్ర, స్థలపురాణం తదితర సమాచారం కమిటి సభ్యులు వివరించారు. వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే కమిటి సభ్యుల కృషిని అభినందిస్తూ తన వంతు సహకారం తప్పక అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు రెడ్డిరిషికేష్, వీరారెడ్డి, హరిక్రిష్ణ, మహేష్‌ఆచారి, నాగేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులపై సత్వరం స్పందించండి

### అడిషనల్ ఎస్పీ డా.వి.బి.రాజ్ కమల్

**రాయచోటి రూరల్, జనవరి 2, ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు సోమవారం స్పందన పిర్యాదులపై సత్వరం స్పందించండి. ఒక్క ఫిర్యాదు కూడా పెండింగ్‌లో ఉండడానికి వీల్లే దని అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ డా.వి.బిరాజ్ కమల్ పోలీసు అధికారు లను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బాధితులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్పందన ఫిర్యాదులను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాలని లేని పక్షంలో చర్యలు తప్ప వని హెచ్చరించారు. ప్రతీ పిటీషనర్‌తో జిల్లా అదనపు ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని వారి పిటీషన్లకు చట్టపరిధిలో పరిష్కారం చూపేలా సంబంధిత పోలీసు అధికారులకు టెలీకాన్ఫరెన్స్ ఆదేశాలు జారీ చేశా రు. కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు తదితర సమస్యలపై 50 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలు స్వయంగా విన్నవించు కున్నారని వాటిని సంబంధిత పోలీసుస్టేషన్ అధికారులకు పంపడం జరిగిందని అదనపు ఎస్పీ వివరించారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు

**రాయచోటి రూరల్, జనవరి 2, ప్రభాతవార్త:**



ముక్కోటి పర్వదినం పురస్కరించుకొని రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మాసాపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజామున రెండు గంటల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఉత్తర ద్వారం నుంచి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు వెంకటే శ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ పోలం దశరథ రామిరెడ్డి, వీరభద్ర స్వామి ఆలయ కమిటీ ఛైర్‌పర్సన్ పోలంరెడ్డి విజయ దంపతులు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గోవింద భక్తుల భజన ప్రదర్శన

**పీలేరు స్టాఫ్‌రిపోర్టరు, జనవరి 2 ప్రబాతవార్తః**



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర సాంస్కతిక ప్రదర్శనలో భాగంగా డిసెంబరు 27వ తేదీ మంగళవారం సమరసత సేవా ఫౌండేషన్ భజన బందం వారిచే స్థానిక తితిదే కళ్యాణమండపం నుంచి పట్టణ పురవీధులలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని ప్రదర్శించారు. ప్రద ర్శనలు పెద్ద ఎత్తున గోవింద నామాన్ని స్మరించారు. కార్యక్రమంలో జిల్లా మండల కన్వీనర్ లక్ష్మీరెడ్డివారి బందం విశ్రాంత ఎంఈఓ రెడ్డెమ్మ, ఉపాధ్యా యులు రామమూర్తి, రమాదేవి, జయచంద్ర పాల్గొన్నారు.

## వగళ్ల కేజీబీవీలో విలువలతో కూడిన విద్య : ఎంఈఓ

**కేవి.పల్లె, జనవరి 2 ప్రభాతవార్తః**



మండలంలోని వగళ్ల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు ఎంఈఓ రెడ్డిబాషా తెలిపారు, సోమవారం వగళ్ల కేజీబీవీ విద్యాలయంలో ముఖ్య అతిధిగా పాల్గొని పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు మెలుకువలు తెలియజేయడం జరిగింది. 9వ తరగతి విద్యార్థులు 8వ తరగతి విద్యార్థిని గాయత్రీ, 7వ తరగతి విద్యార్థిని అనిత, ఇరువురు కజిన్ సిస్టర్స్ అవుతారు, వారి తల్లిదండ్రులు వితరణ చేసిన మైక్‌సెట్‌ను కళాశాల తల్లి దండ్రులైన రామాంజులు, వాణి దంపతులు ఎంఈఓ చేతులు మీదుగా మైక్ సెట్‌ను కళాశాల ప్రిన్సిపాల్ శ్రావణికి అందజేశారు. మైక్‌సెట్‌ను కళాశాల వితరణ చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రావణి కతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంఈఓ పబ్లిక్ పరీక్షలుకు మెలుకువలు చెప్పడం జరి గింది. గతంలో ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఐపీఎస్, ఐఏఎస్‌లాంటి ఉన్నతమైన స్థానంలో ఉన్నారన్నారు. కార్యక్రమంలో బోధన సిబ్బంది జ్యోష్ణ, మున్నీసా, శైలజ, రాధ, ఇందిరమ్మ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బైరీ నరేష్‌ను తక్షణమే అరెస్టు చేయాలి

### జాతీయ రహదారిపై ధర్నాకు దిగిన అయ్యప్ప భక్తులు

**వాల్మీకిపురం, జనవరి 2ప్రభాతవార్తః**



అఖిలాండకోటి బ్రహ్మాండ దైవమని శ్రీఅయ్యప్పస్వామి వారిపై అనుచిత వ్యాఖ్య లు చేసిన తెలంగాణకు చెందిన బైరి నరేష్‌ను తక్షణమే అరెస్టుచేసి కఠిన చర్యలు తీసుకోవాలిని స్థానిక అయ్యప్ప స్వామి భక్తులు సోమవారం మదనపల్లె – తిరుపతి జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి భక్తులు మాట్లాడుతూ కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా అయ్యప్పస్వామి వారి జీవిత చరిత్రపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నరేష్‌పై కఠిన చర్యలు తీసుకొని తక్షణమే అరెస్టు చేయాలని అయ్యప్ప స్వామిదీక్ష భక్తులు జాతీయ రహదారిపై బైఠాయించి నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా తహశీల్దారు కార్యాలయం వరకు వెళ్లి తహశీల్దారు ఫిరోజ్‌ఖాన్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో స్థానిక అయ్యప్పస్వామి సేవా సంఘం భక్తులు పాల్గొన్నారు.

## ప్రకృతి సాగుతో పరిపూర్ణత ఆరోగ్యం

**వాల్మీకిపురం, జనవరి 2 ప్రభాతవార్తః**



వ్యవసాయంలో రసాయనిక మందుల ప్రభావం పెరిగిపోయన నేప థ్యం లో కూరగాయల్లో సైతం విషపదార్థాల శాతం పెరిగిపోయిన నేపథ్యంలో ప్రకతి సాగుతో లభ్యమయ్యే కూరగాయల్లో పరిపూర్ణత ఆరోగ్యం సాధ్యమవుతుందని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నగిరిమడుగులో గడపగడపకు ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ప్రకృతి సాగు కోసం తయారుచేసే ద్రవ జీవామతాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఒకనాటు ఆవుతో లభ్యం అయ్యే వ్యర్థాలైన పేడ, పంచితంతో ప్రకతిసాగు, ఆవు ద్వారా ఎన్నో పోషకాలు ఉండేపాలు, రసాయనిక మందులు ఖర్చులు లేకుండా జీవామతాలు తయారుచేసుకునే పద్ధతులను సిబ్బంది ఎమ్మెల్యేకు వివరించారు. కార్య క్రమంలో ప్రకతి వ్యవసాయ శాఖ సిబ్బంది శ్రీనివాసులు, స్వాతి, రాధమ్మ, ఎల్లారెడ్డి, వెంకటరెడ్డి, అరుణ్ కుమార్, శేషాద్రి, రెడ్డి, పార్వతమ్మ పాల్గొన్నారు.

## ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన వైకాపా నాయకులు

**కేవి.పల్లె జనవరి 2 ప్రభాతవార్థః**



మండలంలోని మోటుపల్లోలపల్లెకు చెందిన వైకాపా నాయకులు యల్లయ్యను పీలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ప్రతిపాదించినందుకు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని తిరుపతిలో కలిసి సన్మానించారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా మండలానికి చెందిన వ్యక్తికి ఇచ్చినందుకు మండల వైకాపా యువజన కన్వీనర్ గజ్జల శీనురెడ్డి ప్రతిపాదించిన వ్యక్తి యల్లయ్యలు ఎంపీని ఘనంగా సన్మానించారు.

## ఆధ్యాత్మిక జ్ఞాని పుల్లయ్యస్వామి మృతి

**ముద్దనూరు జనవరి 2, ప్రభాతవార్త**

ముద్దనూరు పట్టణంలోని యస్ వి గిరి కాలనీలో నివాసము ఉండే, ప్రముఖ ఆధ్యాత్మిక జ్ఞాన సంపన్నులు, పుల్లయ్య స్వామి సోమవారం మృతి చెందారు. ఆధ్యాత్మికంగా అనేక మందికి గరువుగా ఉండిన ఈయనకు రాయలసీమలోని కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల లో శిష్యులు ఉన్నారు.ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి ఆధ్యాత్మికంగా ఎందరికో దైవజ్ఞానాన్ని అందించిన ఈయన మృతి పలువురిని కలతకు గురి చేసింది. ఆయన మృతి విషయాన్ని తెలుసుకొని పలువురు ఆయన నివాస గృహం వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**దువ్వూరు, జనవరి 2, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వివిధ దేవాలయాల్లో సోమవారం వైకుంఠ ఏకాదశి పండగ వేడుకలను భక్తులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఆలయాలను పూలతో, విద్యుత్తు దీపాలతో అలంకరించారు. పాత దువ్వూరులోని శ్రీకోదండ స్వామి దేవాలయంలో ఉత్స వ విగ్రహాలను ఉంచి పూజలు నిర్వహించి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఎక్కువ సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు. ఆలయ వేద పండితులు నరసింహయ్య ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గుడిపాడులోని శ్రీవెంకటేశ్వర దేవాలయంలో, దువ్వూరులోని కేసీ కాలువ సమీపంలో ఉన్న వరసిద్ధి వినాయక ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు, పూజలు నిర్వహించారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష



**దువ్వూరు, జనవరి 2, ప్రభాతవార్త:**

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభాభవనంలో సోమవారం మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ మాట్లా డుతూ ప్రభుత్వం పేదలకు అందించే పక్కా గృహాల నిర్మానాలను వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేసిందని వాటిపై మండల స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది దృష్టి సారించాలన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల ఏర్పాటుపై సమీక్షించారు. గ్రామ సచివాలయాల వారీగా పక్కా గృహాల నిర్మాణం పై ఆరా తీశారు. వెనకబడిన చోట లబ్ధిదారులకు అవగాహన కల్పించి గృహాలు నిర్మించుకునేలా చూడాలన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్ తదితర భవనాలు పూర్తి చేయాలన్నారు. తహసీల్దారు రమాకుమారి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తర ద్వార సీతారాములను దర్శించుకున్న భక్తజనం



**కడప కార్పొరేషన్, జనవరి 2, ప్రభాతవార్త:**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం కడప శారదా నిలయం స్కూల్ వద్ద గల శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో ఉత్తర ద్వార స్వామి వారిని భక్తజనం దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు ప్రసన్న వెంకటేష్, సత్యనారాయణ శర్మ శివకుమార్ శర్మ స్వామి వారికి అభిషేకం చేశారు. స్వామి అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. ఆలయ అర్చకులు ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఆలయ ధర్మకర్త భావనాశి ప్రభాకర్ శ్రేష్ఠి మాట్లాడుతూ భక్తులకు అసౌకర్యాలు కలగకుండా శ్రీసీతారాములను దర్శన భాగ్యంను కలిగించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీసీతారామ స్వామి దేవాలయం ధర్మకర్త భావనాసి ప్రభాకర్ శ్రేష్ఠి అండ్ బ్రదర్స్, ఆలయ అర్చకులు ప్రసన్నవెంకటేష్, సత్యనారాయణ శర్మ పాల్గొన్నారు.

## రూట క్యాలెండర్ ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి

**కడప ఏడురోడ్లు, జనవరి 2, ప్రభాతవార్త:**



రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) ఆధ్వర్యంలో ముద్రించిన వాల్ క్యాలెండర్‌ను ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాషా రూట రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, డైరీ క్యాలెండర్ కమిటీ ఛైర్మన్ హాజీ అబ్దుల్ హాకీంల చేతుల మీదుగా కడప నగరంలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఉర్దూ భాషాభి వృద్ధికి, ఉర్దూ పాఠశాలల, కళాశాలల స్థాపనకు, ఉర్దూ ఉపాధ్యాయుల, అధ్యా పకుల సమస్యల పరిష్కారానికి రూట సంఘం చేస్తున్న కృషి అభినందనీయ మని, ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్రమంలో నగర కార్పొరేటర్లు అజ్మతుల్లా ఖాన్, కమాల్‌బాషా, జిలాన్, ఎన్ఆర్ఐ ఇలియాస్ బాషా, రూట రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బేపారి ఫకృద్దీన్, రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్‌బాషా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహ్మద్ ఇర్షాద్, జాకీర్ హుసేన్ పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి అబ్దుల్ కలాం ఆదర్శం కావాలి

**తంబళ్లపల్లె, జనవరి 2, ప్రభాతవార్త:**



దేశానికి దిశా దశ నిర్దేశించిన దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం అందరికీ ఆదర్శమని చల్లపల్లి నరసింహా రెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమ వారం ఆయన ఆత్మీయ పలకరింపు యాత్రలో భాగంగా తంబళ్లపల్లె మండలం బాలిరెడ్డిగారిపల్లె పంచాయతీ బాలకవారిపల్లె పాఠశాలలో విద్యార్థులతో ముఖా ముఖి చర్చలో భాగంగా వారితో ముచ్చటించారు. ప్రతి విద్యార్థి డాక్టర్, ఇంజినీర్, పోలీసు కావాలని చెప్పగా ఆయన దేశానికి సేవ చేసిన నాయకులను ఆదర్శంగా తీసుకోవాలని హితబోధ చేశారు.

## ఆదరణ సోషల్ సర్వీస్ సొసైటీకి అవార్డు

**కడప వైద్యవిభాగం, జనవరి 2, ప్రభాతవార్త:**

2021-22 సంవత్సరానికి గాను జిల్లాలో అన్ని విభాగాలలో ఉత్తమ సేవలు అందించిన ప్రొద్దు టూరు ప్రాంతానికి చెందిన ఆధరణ సోషల్ సర్వీస్ సొసైటీకి ఉత్తమ యువజన సంఘం అవార్డు ఇవ్వ నున్నట్లు నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి కె.మణికంత ఒక ప్రకటనలో తెలి పారు. కలెక్టరు ఆదేశాల మేరకు ఎంపిక కమిటీ ద్వారా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. జిల్లా ఉత్తమ సంఘం అవార్డును జనవరి 12న జాతీయ యువజన దినోత్సవం రోజున ఆదరణ సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు సత్యనారా యణకు ఉత్తమ యువజన సంఘం అవార్డు ప్రదానం చేస్తున్నట్లు ఇందుకు గాను రూ.25వేలు నగదుతో పాటు సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు.

## నేను.. మీ బిడ్డను.. ఒక్కసారి ఆశీర్వదించండి

**తంబళ్లపల్లె, జనవరి 2, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధి కోసం దశాబ్దాలుగా మీ బిడ్డగా, మనలో ఒకరిగా కృషి చేస్తున్నా ఒక్కసారి నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా అని చల్లపల్లి నరసింహారెడ్డి ప్రజలను కోరారు. సోమవారం ఆత్మీయ పలకరింపు యాత్రలో భాగంగా మండలంలోని బాలిరెడ్డిగారిపల్లి పంచాయతీలో ఆయన సుడిగాలి పర్యటనలో ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు నాయనా ఎన్నాళ్లకు వచ్చావ్.. మా ఇంటి బిడ్డవు.. నీకు కాకపోతే ఎవరికి ఓటేస్తాం నాయనా అని అనునయంగా చెప్పడంతో ఆత్మీయత తొనికిసలాడింది. ఆయన పర్యటించిన ప్రతి గ్రామంలో ప్రజలు, మహిళలు, చిన్నారులు సైతం స్వాగతం పలికి తమ సమస్యలను చెప్పుకొన్నారు. ప్రతి సమస్యను వవిన్న నరసింహారెడ్డి మన సమయం వస్తుంది. పరిష్కారం చేయడానికి ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల నాయకులు రామస్వామిరెడ్డి, శంకర్‌రెడ్డి, మండలంలోని అభిమానులు, బడుగు, బలహీన వర్గాల నాయకులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం

**జమ్మలమడుగు, జనవరి 2, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు మండల పరిధిలోని గూడెంచెరువు గ్రామంలో రాజీవ్ నగర్ కాలనీలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గూడెం చెరువు సర్పంచ్, వైసీపీ నాయకుడు నాగేశ్వర్‌రెడ్డి, రమణ పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ఆదాయ వనరులు పుష్కలంగా ఉన్నాయి

**కడప వైద్యవిభాగం, జనవరి 2, ప్రభాతవార్త:**



రాష్ట్రానికి ఆదాయ వనరులు పుష్కలంగా ఉన్నాయని ప్రనజల అభివృద్ధి చెందితే ప్రభుత్వాన్ని మరిచిపోతారని జగన్‌రెడ్డి ఆలోచన విధానం అని ఇసుక, మద్యపానం, కరెంటు ఛార్జీలు, రిజర్వేషన్ స్టాంప్‌లపై నెలకు వేల కోట్ల రూపాయలు ఆదాయం ప్రభుత్వానికి వస్తోందని ఈడబ్బంతా క్యాష్ రపంలో సీఎం జగన్ తన ఖాతాలోకి పోతోందని ప్రజలను మాత్రం గొర్రెలను చేసి మోస పూరిత పాలన చేస్తున్నాడని తెదేపా కడప అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్ బాబు, సీనియర్ నాయకులు లక్ష్మీరెడ్డి అన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ జిలానీబాషా, ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, డివిజన్ ఇన్‌ఛార్జి డి.శివ,వెంకటేష్ యాద వ్, జింకా శ్రీనివాసులు, నగర ఉపాధ్యక్షుడు కె.సుబ్బయ్య, ఎస్సీ సెల్ నాయ కులు కె. సుబ్బరాయుడు, బండి జయశేఖర్, నాదెల దస్తగిరి, చీమకుర్తి బాబు, పి.శ్రీనివాసులు, అమీర్‌బాషా, 41వ డివిజన్ శివశంకర్‌రెడ్డి, అబ్దుల్ రాయల్ కరీం పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి దైవభక్తి అవసరం : రమేష్ కుమార్‌రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె, జనవరి 2, ప్రభాతవార్త:**



సమాజంలో ప్రతి ఒక్కరికి దైవభక్తి అవసరమని రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్కిరెడ్డిపల్లె మండలం బూడిదగుంటపల్లెలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజల మధ్య ఈర్ష్యద్వేషాలు పెరిగి భక్తి భావాలు తగ్గుతున్నాయని తెలిపారు. ప్రజలు నీతి నిజాయితీ ఐకమత్యంతో ఉండా లన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ భువనేశ్వర్‌రెడ్డి, రమణ, రాజారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భూములు పంపిణీ చేయాలని కలెక్టరుకు వినతి

**కడప కార్పొరేషన్, జనవరి 2, ప్రభాతవార్త:**

ఓబులవారిపల్లె మండలం బాలిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన వంద కుటుంబాల సభ్యులు గత కొన్ని సంవత్సరాలుగా జీవిస్తున్నారని అయితే గత గొన్ని సంవత్సరాలుగా వీరికి కొంత మంది దళితులకు సెంటు భూమి కూడా లేదని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరిషకు స్పందన కార్యక్రమంలో సీపీఐ నాయకులు మండల కార్యదర్శి నాగమ్మ, నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వై.కోట రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 11/55లో దాదాపు 200 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని దానిని కొంత మంది రాజకీయ నాయకులు అండదండలతో గతంలో ఆన్‌లైన్ చేసుకొని ఉన్నారని వాటిని పరిశీలించి అర్హులైన దళిత పేదలకు భూమిని పంపిణీ చేయాలన్నారు. మండలంలో పలుచోట్ల చెరువులు, కుంటలు, ఆక్రమించి యథేచ్ఛగా సాగు చేస్తున్న ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసులు, సుమిత్రమ్మ, రాజబోయిన సెల్వకుమార్, నరసిం హులు, బాలిరెడ్డిపల్లె గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కురబలకోటలో గ్రామసభ

**కురబలకోట, జనవరి 2 ప్రభాతవార్త:**

కురబలకోట గ్రామ సచివాలయంలో సర్పంచ్ సుజాత అధ్యక్షతన సోమవారం గ్రామసభలను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామసర్పంచ్‌సుజాత మాట్లా డుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద మంజూరైన రూ.20లక్షలను గ్రామపరిధిలోని పల్లెల్లో సిసి రోడ్లు, మురికికాలువల నిర్మాణాలకు వ్యయం చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ గ్రామసభలు ఎంపిపి దస్తగిరి సాబ్ మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్ర శేఖర్‌రెడ్డి, కోఆప్షన్‌మెంబర్ ఎం ్సానుల్లా, ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్, ఈఓఆర్‌డి అబ్దుల్‌సుకూర్,సెక్రటరీ శేషగిరి రావు, వార్డుమెంబర్లు, వాలంటీరు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు ఆర్థిక సాయం



**ఓబులవారిపల్లె, జనవరి 2, ప్రభాతవార్త:**

రైల్వేకోడూరు నియోజకవర్గంలో సామాజిక సేవే పరమావధిగా ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా మానసిక వికలాంగులకు ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి ఆయన కుమారుడు రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ముక్కా సాయివికాస్‌రెడ్డిలు మంగంపేట గ్రామానికి చెందిన మానసిక వికలాంగులు అయిన 2 కుటుంబాలకు చెందిన చిన్నారులకు రూ.50వేలు ఒక్కొక్కరికి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో హర్షించదగ్గ విషయమని రంగనాయకులు, సుధారాణి, వెంకటేష్, మల్లమ్మలు తమ బిడ్డలకు ఆర్థిక సాయం అందజేసినందుకు జీవితాంతం వారికి రుణ పడి ఉంటామని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ అరవ శ్రీధర్, గుంతకల్లు డివిజన్ జీడీఆర్‌బీ బోర్డు మెంబర్ తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి, వైసీపీ నాయకులు బత్తెన వేణుగోపాల్‌రెడ్డి, ముక్కా మధుసూదన్‌రెడ్డి, బొమ్మవరం నారాయణరెడ్డి, ముక్కా చెంగల్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల గుండె చప్పుడు జగనన్న

**చిట్వేలి, జనవరి 1 ప్రభాతవార్త**

పేద ప్రజల గుండెచప్పుడు ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని చిట్వేలి గ్రామ ఉపసర్పంచ్ వైసిపి నాయకులు ఉమామహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిట్వేలి గ్రామ పంచాయతి కార్యాలయంలో 1, 2 సచివాలయాల పరిధిలో నూతనంగా అర్హత పొందిన 20 మందికి 2750 రూపాయల పింఛను సచివాలయ సిబ్బందితో కలిసి లబ్దిదారులకు అందించారు. ప్రస్తుతం గ్రామ పరిధిలోని సచివాలయ సిబ్బంది అర్హత ఉన్న వారందరికి వెనువెంటనే పింఛన్లు అందిస్తున్న తీరు జగన్ మోహన్‌రెడ్డి పాలనకు ఒకే నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌లు సుబ్రమణ్యంరెడ్డి, రాజు, వాలంటీర్ మునిశేఖర్, పంచాయతి సిబ్బంది లబ్దిదారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యోగాలో అరవింద ప్రతిభ

**కురబలకోట, జనవరి 2 ప్రభాతవార్త:**



రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో మిట్స్‌కళాశాలకు చెందిన బిటెక్ విద్యార్థి అరవింద్ ప్రతిభ కనపరచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అధారిటి ఆధ్వర్యంలో కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో అరవింద్ తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పథకాన్ని కైవసం చేసుకొన్నారని ఆయన తెలిపారు. ఈ విద్యార్థి జనవరి 4నుంచి 7వరకు పాండిచ్చేరిలో జరిగే అంతర్జాతీయ యోగా పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థిని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ, ప్రిన్సిపాల్ పిజికల్ డైరెక్టర్ దామోదరన్ అభినందించారు.

## ఆలయాల్లో పోటెత్తిన భక్తజనం

**ప్రొద్దుటూరు అర్బన్ జనవరి 02, ప్రభాతవార్త**



సంవత్సరంలో ప్రతి నెల 2 ఏకాదశుల చొప్పున వచ్చే 24 ఏకాదశులలో అత్యంత పవిత్రమైన, పుణ్యప్రదమైన ఏకాదశి పుష్య మాస ఏకాదశి వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి పర్వదినం సోమవారం పట్టణంలో వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని బొల్లవరం శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో, పాత మార్కెట్ మహాలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, కృష్ణాలయం, వాడవాడలా వున్న రామా సయా లలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయ మూలవిరాట్టు లకు ప్రత్యేక గో క్షీర, పంచామృతాభిషేకాలు, విశేష పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు, మహానివేదనం, మహా మంగళహారతి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కాగా వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయాలలో తెల్లవారుజాము నుండి భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. గోవింద నామ స్మరణతో స్వామి, అమ్మవార్లను దర్శించుకొని కాయ, కర్పూరం సమర్పించుకుని చల్లగా కాపాడాలని వేడుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## మద్యంకు బానిసతై భవిష్యత్తు చిత్తు

**కురబలకోట, జనవరి 2 ప్రభాతవార్త:**



మత్తుపదార్థాలకు బానిస అయితే భవిష్యత్తు చిత్తు అవుతుందని మదనపల్లె ఎక్సైజ్ అధికారులు రాధాక్రిష్ణ, మురళీ కిషోర్ అన్నారు. సోమవారం అంగళ్ళు కు సమీపాన జీవిఐసిలో మత్తుపదార్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం మత్తుకు అలవాటు పడితే విద్యార్థులు విద్యలో రాణించలేరని గుర్తు చేశారు. మత్తుపదార్థాలపై విద్యార్థులకు అధ్యాపకులు అవగాహన కల్పించా ల్సిన అవసరం ఉందన్నారు. కళాశాలలో మత్తుపదార్థాల గురించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎన్‌వి. రమణారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ చంద్రశేఖర్, అడ్మిన్ డైరెక్టర్ వాసు, ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి, డిప్లమా ప్రిన్సిపాల్ ప్రవీణ్, హెచ్ఓడిలు మీనాజ్ పాల్గొన్నారు.

## తాలూకా సిఐకి అభినందనలు వెల్లువ

**మదనపల్లెక్రైం, జనవరి 2 ప్రభాతవార్త:**



హత్య కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను 48గంటల్లోనే అదుపులోకి తీసుకొన్న మదనపల్లె తాలూకా సిఐ సత్యనారాయణకు అభినంద నలు వెల్లు విరుస్తున్నాయి. ఎస్పి ఉన్నతాధికా రులు పలువురు సిఐని ప్రత్యేకంగా అభినందించారు. గతనెల 26న రాత్రి బెంగుళూరు రోడ్డులోని మామిడితోపులో నిమ్మనపల్లె మండలం గుండ్లబురుజు గొల్లపల్లెకు చెందిన రమేష్ దారుణహత్యకు గురైన విషయం తెలిసిందే. మృత దేహాన్ని గుర్తుపట్టకుండా చేయడం కోసం నిందితులు రమేష్ తను నరికి తీసుకెళ్ళి కాల్చి వేశారు. అయితే తాలూకా సిఐ సత్యనారాయణ ఎంతో చాకచక్యంగా మృతుడు రమేష్‌గా గుర్తించి, నిందితులను పట్టుకోవడం కోసం ప్రత్యేకంగా ఐదు బృందా లను ఏర్పాటు చేశారు. స్వయంగా రంగంలోకి దిగిన సిఐ కేవం 48 గంటల్లో నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ కేసులో ఏడు మందిని ఇప్పటికే రిమాండుకు తరలించారు. సిఐ పనితీరును జిల్లా ఎస్పి హర్షవర్ధన్‌రాజు మీడియా ఎదుట అభినందించారు.

## 14మంది కోడిపందెగాళ్ళు అరెస్టు

**మదనపల్లెక్రైం, జనవరి 2 ప్రభాతవార్త:**

14మంది పేకాట ఆడుతున్న వారిని అరెస్టుచేసినట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు. మదనపల్లె రూరల్ మండల చీకలబైలు సమీపంలో కోడిపందాలు ఆడుతున్నట్లు సమాచారం రావడంతో సిఐ ఆదేశాల మేరకు తాలూకా పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 14మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.24వేలు నగదు, మూడుకోళ్ళను స్వాధీనం చేసుకున్నారు.

## పింఛను పెంపుతో ముందస్తు పండుగ వాతావరణం

**చిట్వేలి, జనవరి 1 ప్రభాతవార్త**



పింఛను పెంపుతో లబ్దిదారుల్లో ముందస్తు పండుగ వాతావరణం ఏర్పడిందని వైసిపి సీనియర్ నాయకులు దేవ మాచుపల్లె ఎల్‌వి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మండల ఎంపిపి చంద్ర, సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామ పరిధిలోని పింఛను లబ్దిదారులకు 2750 మొత్తాన్ని అందించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మాట మీద నిలవడం జగన్‌మోహన్‌రెడ్డికి చెల్లుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి అండగా నిలవాలని లబ్దిదారులను కోరారు. కార్య క్రమంలో పంచాయతి కార్యదర్శి విజయలక్ష్మీ, కిరణ్, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సుభిక్షం

**చిట్వేలి, జనవరి 1 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని చిట్వేలి వైసిపి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వైసిపి నాయకులు మేక జయరాంరెడ్డి, మోచర్ల నరసింహ, పంట హరినాథ్ తదితరులతో కలిసి కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మోసాటి రాముడు, మంద నాగేశ్వర, సుబ్బరాయుడు, సర్పంచ్ గానుగపెంట ఈశ్వరయ్య, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎంపిపికి నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలిపిన అధికారులు

పెద్దమండ్యం జనవరి 2 ప్రభాతవార్త



ఎంపిపి పూర్ణ చంద్రికా రమేష్‌కు మండలఅధికారులు ఎంపిడివో శ్రీధర్, ఆర్‌డబ్ల్యూ ఎస్ఏఈ హరి, ట్రాన్స్ కో ఏఈ, పిఆర్ఏఈ, సర్పంచులు బాషా, కంటి విశ్వనాధరెడ్డి ఎంపిటీసీలు జయరాం, చంద్ర, కేశవా, రవి, కోఆప్షన్ ఖాదర్ వల్లి, పరిపాలనా అధికారి వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర వరప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ షమీవుల్లా, టైపిస్ట్‌చంద్ర, ఈవోఆర్డీ జనార్దన, కార్యదర్శులు జగన్, సైలజా, ఖాదర్ బాషా సచివాలయ సిబ్బంది, మండలస్థాయి అధికారులు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం జడ్పీటీసీ పీరమ్మకు శాలువాలు కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023లో అందరికీ శుభం జరగాలని ఆకాంక్షించారు.

## భక్తులతో కిక్కిరిసిన దేవాళయాలు

పెద్దమండ్యం జనవరి 2 ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. సోమవారం ఉదయాన్నే మాఘ స్నానాలు చేసి స్థానిక శివాలయం, రామాలయం,పాపేపల్లె లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, సాయిబాబా గుడి, దేవాళయాల్లో భక్తులు పోటెత్తారు. భక్తులు స్వాములవారికి అభిషేకాలు చేశారు.

## బంగారు భవిష్యత్ కోసమే ట్యాబ్‌ల పంపిణీ

### సర్పంచ్ జమీర్‌అలీఖాన్, ఎంపిపి అప్పల్ల

గుర్రంకొండ, జనవరి 2, ప్రభాతవార్త



విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసమే ఈ ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమ మని సర్పంచ్ జమీర్‌అలీఖాన్, ఎంపిపి అప్పల్లలు అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జమీర్‌అలీఖాన్, ఎంపిపి అప్పల్ల, జెడ్‌పిటిసి ముక్తియార్‌అలీఖాన్, ఎంపిటిసి ఖదీర్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నారన్నారు. తెలుగు హైస్కూ ల్, ఉర్దూ హైస్కూల్ విద్యార్థులందరికీ ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరిగింద న్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, మండల ఆర్‌బికె డైరెక్టర్ మురాషావలి, హౌస్‌ఫెడ్ ఛైర్మన్ నక్కా గోపి, నాయకులు సైదుల్లా, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :



పట్టణంలో సోమవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రసన్న వెంకటేశ్వరస్వామి గుడిలో తెల్లవారుజామున 3గంటల నుంచి ఉత్తర ద్వారం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకొన్నారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి. కమీషనర్ ప్రమీల ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఛైర్మెన్ బింగి పాండు వారికి ప్రత్యేకంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనపగుట్ట సమీపంలోని శ్రీ అభయ లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానంలో ఉత్తర ద్వారం గుండా భక్తులు స్వామివారిని దర్శించుకొన్నారు. ఉదయం 3గంటలకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు రమేష్‌స్వామి ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి.

## వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్‌చే పెన్షన్లు పంపిణీ

మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్ ఎస్.ఎ.కరీముల్లా ఆది, సోమవారం రెండు రోజులు పాటు పెన్షన్లు పంపిణీ చేశారు. పట్టణంలోని 14వ వార్డులో కౌన్సి లర్ షేక్ షబానాతో కలసి వృద్దులకు, వితం తువులకు, వికలాంగులకు పెన్షన్లు పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం పెంచని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వృద్దులకు రూ.2750 పెన్షన్లు పెంచడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతున్నా రన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నా రన్నారు. ప్రజలందరూ వైకాపాను ఆదరించి 2024 ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు.

## స్పందనకు ఒకే ఫిర్యాదు

మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :

మున్సిపాలిటిలో సోమవారం ఉదయం 10.30గంటల నుంచి 11.30 గంటల వరకు నిర్వహించిన స్పందన కార్యక్రమానికి సమస్యలు కరువయ్యాయి. ఒకే ఒక సమస్యను అర్జీ రూపంలో ఫిర్యాదు దారులు విన్నవించుకోవడం జరిగింది. గంటపాటు మున్సిపల్ కమీషనర్ ప్రమీళ ఆద్వర్యంలో జరిగిన స్పందనా కార్యక్రమానికి పట్టణ ప్రజలు ఎలాంటి సమస్యలను విన్నవించుకోకపోవడం విశేషంగా ఉంటుంది. సాధారణంగా పట్టణంలో పలు సమస్యలతో ప్రజలు నిత్యం మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఉంటారు. అయితే స్పందనలో మాత్రం విన్నవించుకోకపోవడం గమనార్హం.శానిటేషన్, వీధిదీపాలు, ప్లాన్ అప్రూవుల్, ఇంటి పన్నులకు సంబంధించి కొత్త అసెస్‌మెంట్స్, టైటిల్ డీడ్‌లో పేరు మార్పిడి, పెన్షన్లు, హౌసింగ్ లాంటి సమస్యలతో ప్రజలు కౌన్సిలర్లు, అధి కారులు చుట్టూ తిరుగుతుంటారు. సమస్యలుపరిష్కారం కావాలంటే స్పందనలో విన్నవించుకోవాలని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పదేపదే చెబుతున్నా ప్రజలు ఆ దిశగా దృష్టి పెట్టడం లేదు. ఇకనైనా పట్టణ స్పందనా కార్యక్రమంలో సమస్యలను విన్న వించుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మంత్రిని కలిసిన మార్కెట్‌యార్డు డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి

మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :



రాష్ట్ర అటవీశాఖ, విద్యుత్, భూగర్భ గనులశాఖామంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డిని వ్యవసాయ మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి కలిశారు. ఆదివారం రాత్రి ఎమ్మెల్యే నవాజ్‌బాషాతో కలసి ఆయన మంత్రికి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రితో పాటు ఎంపి లోకసభ పక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరంలో రైతులు, ప్రజలు, మార్కెట్‌యార్డు వ్యాపారులు, కూలీలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## రాష్ట్ర కార్పెంటర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

పీలేరు స్టాఫ్ రిపోర్టర్,జనవరి 2 ప్రభాతవార్తః



పీలేరు కార్పెంటర్ అసోసియేషన్ క్యాలెండర్‌ను రాజంపేట పార్లమెంటు ఎంపీ మిథున్‌రెడ్డి చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబికా ప్రతి అచారి జిల్లా కోకన్వీనర్ రెడ్డిబాబు, గౌరవ సలహాదారు వేణు ఆచారి, కమిటీ మెంబరు తిరుమలాచారి, భాస్కరాచారి, సురేంద్రబాబు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు

### వ్యాపార వేత్త రామచంద్రయాదవ్ ప్రత్యేక పూజలు

రామసముద్రం, జనవరి 2 ప్రభాతవార్త:



వైకుఃట ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు ఆల యాల్లో భక్తులతో నిండిపోయాయి. మండల కేంద్రంలోని లక్ష్మీజనార్ధన్‌స్వామి ఆలయం, వాలీశ్వరస్వామి, దిగువపేట మూగవాడిలోని ఈశ్వరాలయాలు, చెంబుకూరు, దాసార్లపల్లెలోని రామాయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రముఖ వ్యాపార వేత్త, జనసేన నాయకులు రామ చంద్ర యాదవ్, మండల కన్వీనర్ భాస్కర్ గౌడు, మండల టిడిపి అధ్యక్షులు విజయ కుమార్‌గౌడు, సోమశేఖర్‌గౌడ, టిడిపి గ్రామక్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్ గౌడు, కుటుంబసభ్యులు లక్ష్మీజనార్ధన స్వామి వారిని దర్శించుకొని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో టిడిపి నాయకులు ధనంజమూర్తి, దివ్యరెడ్డి, సింధురెడ్డి, నీరవ్‌రెడ్డి పాల్గొన్నారు.

## హజ్‌హౌస్ పరిసరాలు శుభ్రపరిచి కేర్ టేకర్‌ను నియమించాలి

### - కలెక్టర్‌ను కలిసిన సంఘ సేవకులు సలావుద్దీన్

కడప వైద్యవిభాగం, జనవరి 2, ప్రభాతవార్త:



హజ్‌హౌస్‌ను అసాంఘిక కార్యకలాపాల నుంచి కాపాడి పరిసరాలు శుభ్రపరిచి వినియోగంలోకి తేవాలని సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ సోమ వారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. కరోనా కష్టకాలంలో కోవిడ్ సెంటర్‌గా ఉపయోగపడిన హజ్‌హౌస్‌ను ఇంత వరకు పట్టించుకోకపోవడం బాధాకర మని తెలిపారు. హజ్‌హౌస్ నలువైపులా పిచ్చి మొక్కలు కంప చెట్లతో దారుణంగా ఉందని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఉందన్నారు. రూ.30 కోట్లు ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ముస్లిం మైనా ర్టీల మనోభావాలు భంగం కలగకుండా హౌస్‌ను శుభ్రపరచాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. స్పందించిన కలెక్టరు విజయరామరాజు హజ్‌హౌస్ పరిసరాలు శుభ్రపరిచి పిచ్చిమొక్కలు తొలగించాలని మైనార్టీ వెల్ఫేర్‌మెంట్‌కు సిఫారసు చేశారు. సీఎం దృష్టికి వెంటనే తీసుకెళ్లి బడ్జెట్ వచ్చేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారన్నారు.

## శ్రీనేలమల్లేశ్వరస్వామిని దర్శించుకొన్న జయరామ్‌నాయుడు

నిమ్మనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త:



అన్నమయ్యజిల్లా మదనపల్లె నియోజకవర్గ నిమ్మనపల్లె మండలం తవళం గ్రామంలో వెలసియున్న శ్రీ ప్రముఖ నేల మల్లేశ్వరస్వామిని వైకుంఠ ఏకాదశి సందర్భంగా జయరామనాయుడు దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జయరామ్‌నాయుడు మాట్లాడుతూ సకల కష్టాలను హరింప చేసి ప్రజలపై దేవుని చల్లని చూపు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పెంచుపాడు స్వామి, జెవి.రమణ, ముద్దుక్రిష్ణమనాయుడు, మాజీ ఎంపిపి రామక్రిష్ణ, బోనాల ఉమేష్, శివకుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

నిమ్మనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త:



విద్యార్థులకు తమవంతుసాయంగా స్థానిక ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఛైర్మెన్ ఆదీదుల్లా సోమవారం పదవతరగతి విద్యార్థులకు (సిఆర్‌డిఏ) పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వంతు సాయంగా ప్రతి ఒక్కరూ సక్రమంగా విద్యను చదువి ఉన్నతస్థానాలకు ఎదగాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## ఎంపి నిధులతో మసీదుల్లో అభివృద్ధి పనులు

కలికిరి, జనవరి 2 ప్రభాతవార్త:



రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి నిదులతో కలికిరి పంచాయితీలోని మసీదుల అభివృద్దికి రూ.43లక్షలు నిధులు మంజూరు అయినట్లు కలికిరి మండలం ఎంపిపి వేంపల్లి నూర్జాహన్ తెలిపారు. పంచాయితీలోని మసీదుల్లో అభివృద్ది పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని ఎంపిపి, ఆమె తనయుడు మైనార్టీ యువనాయకులు వేంపల్లి బావాజీ ఇటీవల ఎంపి మిథున్‌రెడ్డిని కలసి విన్నవించడం జరిగింది. వెంటనే స్పందించిన ఎంపి రూ.43లక్షలు నిధులు మంజూరు చేయడంతో సోమవారం కలికిరి ఆర్‌అండ్‌బి అతిధిగృహంలో మసీదుల పెద్దలకు నిధులకు సంబంధించిన పత్రాలను రాష్ట్ర మైనార్టీ కమీషన్ ఛైర్మెన్ డాక్టర్ ఇక్బాల్‌అహమ్మద్‌ఖాన్‌చే మైనార్టీ యువనాయకులు బావాజి పత్రాలను మసీదు పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ కమీషన్ ఛైర్మెన్ డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లింలకు వైసిపి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, మసీదు పెద్దలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో గ్రామ సభలు విజయవంతం

కలికిరి, జనవరి 2 ప్రభాతవార్త:



మండలంలోని 14పంచాయితీల్లో సోమవారం ఎంపిడిఓ గంగయ్య పర్యవేక్షణలో జరిగిన గ్రామ సభలు విజయవంతమయ్యాయి. 2023 సంవత్సరంలో గ్రామసభలు నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశించినట్లు ఎంపిడిఓ స్థానిక పంచాయతీ అధికారులకు, సర్పంచ్‌లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన, మర్రి కుంటపల్లె పంచాయితీలో సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అధ్యక్షతన, గుండ్లూరులో సర్పం చ్ సైపుల్లా, పత్తేగడలో సర్పంచ్ రెడ్డమ్మ, పారపట్లలో సర్పంచ్ అరుణ, గుట్టపాళ్యం పంచాయితీలో సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. మొర్రంకిందపల్లె పంచాయతీలో సర్పంచ్ అరుణకుమారి అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ మాట్లాడుతూ పంచాయితీ అభివృద్దికి స్థానిక ప్రజలు సహకరించాలని కోరారు. ఎంపిడిఓ గంగయ్య పర్యవేక్షణలో జరిగిన గ్రామసభల్లో కలికిరి పంచాయతీ ఈఓ ఉదయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు తిమ్మారెడ్డి, రమేష్‌బాబు, గోపి, వార్డు మెంబర్లు, ఆశాకార్యకర్తలు, సంఘమిత్రాలు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశిన ఆలయాలు కిటకిట

పీలేరు స్టాఫ్ రిపోర్టర్, జనవరి 2 ప్రభాతవార్తః



పట్టణంలోని పలుదేవాల యాలు కోటపల్లె శ్రీపద్మావతి ఆండాల్ సమేత వెంకటే శ్వరస్వామి, కడప మార్గంలోని శ్రీవెంకటేశ్వర స్వామి, మదనపల్లె మార్గంలోని శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి, శివాలయం, షిరిడి సాయి బాబా ఆలయం, వినాయక స్వామి ఆలయం, అగ్రహారం లక్ష్మీనరసింహస్వామి ఆలయా లలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కోటపల్లెలో వెలసిన శ్రీపద్మావతీ ఆండాల్ వెంకటేశ్వరస్వామి ఆలయం, కడప మార్గంలోని వెంకటే శ్వరస్వామి ఆలయాలలో వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేసి భక్తులకు దైవ దర్శనం కలి ్పంచారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకున్నారు.

## అర్హులందరికీ పెన్షన్ ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు జనవరి 02, ప్రభాతవార్త



రాష్ట్రంలో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి నూతన పింఛన్లు మంజూరు చేసే నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నూతనంగా మంజూరైన 864 పింఛన్లను 2750 రూపాయల చొప్పున లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పెన్షన్లు పట్టణంలో 464 రూరల్ పరిధిలో 420 వెంచర్లు మంజూరయ్యాయి అన్నారు కేవలం కలిగిన వారికే పెన్షన్లు అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు అనంతరం వైసిపి శ్రేణులు ముఖ్యమంత్రి వైయస్ జగ న్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరెడ్డి నరసింహా రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి మున్సిపల్ కమిషనర్ పివి రమణయ్య అసిస్టెంట్ కమిషనర్ రంగస్వామి కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి ఇర్ఫాన్ భాష పిట్టా బాలాజీ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి వైసీపీ నాయకులు పాలగిరి ఖాజా వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి సుధాకర్ మాదిగ మహిళా నేతలు రసపుత్ర రజిని పార్వతి, లబ్దిదారులు ప్రజలు పాల్గొన్నారు.

## 10వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ప్రొద్దుటూరు జనవరి 02, ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు స్థానిక టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో మున్సిపల్ పరిధిలోని 10 వ వార్డులో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించినందుకు అధికారం చేపట్టిన జగన్ ప్రజలపై చెత్త పన్ను, కరెంట్ బిల్లులు నిత్యావసర ధరలు గ్యాస్ తదితర ధరలు పెంచుకుంటూ పోతూ ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నారని ప్రజలకు ఆయన వివరించారు. సంక్షేమం పేరుతో రాష్ట్రంలో సంక్షోభాన్ని సృష్టిస్తూ పాలన చేతకాక రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టిన ఈ ప్రభుత్వానికి ఓటు వేసి మాకు ఏం ఖర్మరా అని ప్రజలు తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండలం ఉపాధ్యక్షుడు షరీఫ్ కవి, పట్టణ తెలుగు యువత కార్యదర్శి పల్లా సాయిరాం, పల్లా రాజు, వంకం సుబ్బరాయుడు, రబ్బా బాలు, పల్లా అంజిబాబు, మధు సుభాన్ పాల్గొన్నారు.

## డీవైఎఫ్ఐ 2023 క్యాలెండర్ ఆవిష్కరణ

జమ్మలమడుగు, జనవరి 2, ప్రభాతవార్త:



భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) 2023 క్యాలెండర్‌ను జమ్మలమడుగు శాసన సభ్యులు మూలే సుధీర్‌రెడ్డి తన కార్యాలయంలో సోమ వారం ఆవిష్కరించినట్లు డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. ఎమ్మెల్యే ముందుగా జమ్మలమడుగు నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డీవైఎఫ్ఐ యువజన సంఘం జిల్లాలో మంచి కార్యక్రమాలు చేస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో నాయకులు ఆదాం, ప్రసాద్, సతీష్ పాల్గొన్నారు.

## వృద్దులకు దుస్తులు పంపిణీ

జమ్మలమడుగు, జనవరి 2, ప్రభాతవార్త:



జమ్మలమడుగు మండలం పొన్నతోట సెయింట్ ఆంథోని వారి చర్చీ ఆవరణలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన 120 మంది వృద్దులకు పోరుమామిళ్ల మండలంలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డా.గీత థోమాస్ రెడ్డి చిత్త దంపతులు సంక్రాంతి పండగను పురస్కరించుకొని దుస్తులు పంపిణీ చేశారు. వాటిని వారి ప్రతినిధి ఎల్.ప్రసాద్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద వృద్దులకు కొంత చేయూతనివ్వాలని పండుగలు సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో పొన్నతోట విచారణ గురువులు ఫాదర్, రాజన్న, వృద్దులు పాల్గొన్నారు.

## రాధాకృష్ణ మందిరంలో వైకుంఠ ఏకాదశి పూజలు

కమలాపురం, జనవరి 2, ప్రభాతవార్త:



కమలాపురం పట్టణ పరిధిలోని రైల్వేగేటు సమీపాన వెలసిన శ్రీరాధాకృష్ణ మందిరంలో సోమవారం వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజలను నిర్వహిం చారు. ఉత్తర ద్వారం ద్వారా శ్రీ మహ విష్ణువును దర్శిస్తే పుణ్యఫలంతో పాటు శుభ ఫలితాలు సిద్ధిస్తాయని భక్తులు విశ్వసిస్తారు. ఈ రోజు వైకుంఠ ఏకాధి కావడంతో ప్రజలు తెల్లవారుజాము నుంచి ఉత్తర ద్వారం ద్వారా శ్రీరాధాకృష్ణను దర్శించు కున్నారు. తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డితో పాటు సతీమణి సరళాదేవి ఉత్తర ద్వారం ద్వారా ప్రవే శించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం మూలవిరాట్‌కు పునఃపూజ కార్యక్రమం నిర్వహించారు.

## భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు

లక్కిరెడ్డిపల్లె, జనవరి 2, ప్రభాతవార్త:



వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని మండలంలోని శివాలయాలు వెంకటే శ్వర స్వామి ఆలయం గంగమ్మ ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామునుంచే ఆలయాల్లో వేదపండితులు స్వామి వారికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. లక్కిరెడ్డిపల్లెలోని బూడిదగుంటపల్లి గ్రామంలో వెలసిన శివాలయంలో రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శివాలయంలో పాల్గొని పూజలు నిర్వహించారు. లక్కిరెడ్డిపల్లె వెంకటేశ్వర ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

## సౌమ్యనాధుని దర్శించుకొన్న మేడా విజయశేఖర్‌రెడ్డి

నందలూరు, జనవరి 1 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీసౌందర్యవల్లి సమేత సౌమ్యనాథస్వామి ఆలయాన్ని ఆదివారం రాజంపేట ఎమ్మెల్యే సోదరుడు మేడా విజయశేఖర్‌రెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనానికి ఆలయానికి విచ్చేశారు. ఆయన రాక సందర్భంగా నందలూరు మండలంలోని నాయకులు పెద్దఎత్తున ఆయనకు స్వాగతం పలికారు. వారితో కలిసి ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంగ్ల నూతన సంవత్సరంలో స్వామివారిని దర్శించుకోవడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన దక్షిణద్వారాన్ని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో అందరూ బాగుండాలని ఆయన ఆకాంక్షించారు.

## పంచాయతీల అభివృద్ధికి మరింత కృషి చేయాలి

పెండ్లిమర్రి, జనవరి 2, ప్రభాతవార్త:

మండలంలోని ఎంపీడీవో కార్యా లయంలో సోమవారం సమావేశం ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధి కారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ బాలయ్య, డీఎల్‌డీవో వెంకట సుబ్బయ్య పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను మరింత అభివృద్ధి చేయాలని సచివాలయ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. వారు చేసే పనులపై పలు సూచనలు, సలహాలు అందించారు. సచివాలయ సిబ్బంది చేసే పనులు పూర్తిగా ప్రజలకు కూడా తెలియాలని ఒక శాఖ నుంచి సిబ్బందిని రివ్యూ చేశారు. గ్రామ ప్రజలకు సిబ్బంది అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. విధులకు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. ప్రతి శాఖకు రికార్డులు నమోదు చేసి సక్రమంగా చూసుకోవాలన్నారు. అర్హులైన పింఛనుదారులకు అన్యాయం జరగకుండా చూడా ల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్‌రాజు, మండల స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 2, ప్రభాతవార్త:

స్థానిక శ్రీనివాసనగర్‌లోని చెక్క డిపో నిర్వహిస్తున్న వ్యక్తి రాత్రి పొద్దుపోయిన తరువాత ఎదురుగా ఉన్న ఇంట్లోకి మారుతుండడంతో అతని కుమారుడు అష్రఫ్ (20) తన ఇంట్లోని ఇనుప కడ్డీని ఎదురింట్లోకి తెస్తుండడంతో పొరపాటున వీధిలో ఏర్పాటు చేసిన కరెంటు స్తంబం మెయిన్‌లైన్‌కు తగలడంతో విద్యుత్తు సరఫరా అయ్యి అష్రఫ్ మృతి చెందాడు. మృతుడి తల్లి దిల్షాద్ వెంటనే అక్కడికి చేరుకొని కుమారున్ని తగలడంతో ఈమెకు బలమైన గాయాలయ్యాయి. ఈమెను మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అదే వీధిలో ఉంటున్న చిన్నారి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న టుటౌన్ సీఐ ఇబ్రహీం సంఘటనా స్థలానికి చేరుకొని అష్రఫ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు



ప్రొద్దుటూరు జనవరి 02, ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భం గా బొల్లవరంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామిని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యులు చిప్పగిరి వెంకటప్రసాద్ కుమార్ దంప తులు సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ గోనా ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన సంద ర్భంగా వచ్చిన భక్తులకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఆలయానికి చేరుకున్న చిప్పగిరి ప్రసాద్ దంపతులకు ప్రత్యేక దర్శనం కల్పించి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభవేళ ప్రజలం తా సుఖ సంతోషాలు అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలతో జీవనం కొనసాగిం చేలా దీవించాలని వెంకటేశ్వర స్వామిని చిప్పగిరి ప్రసాద్ దంపతులు వేడుకున్నారు

## ఉత్తర ద్వారాన స్వామిని దర్శించుకున్న భక్తులు

కమలాపురం, జనవరి 2, ప్రభాతవార్త:



కమలాపురం మండలంలోని శ్రీ రామాపురం మహ పుణ్యక్షేత్రం భక్తుల కొంగు బంగారంగా హరిహర దేవతా మూర్తులు గల మహావిష్ణువు మోక్ష నారాయణ మూర్తిగా వెలసిన శ్రీరామాపురం మహ పుణ్యక్షేత్రం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులతో కిటకిటలాడింది. సోమవారం తెల్లవారు జామున 5 గంటల నుంచి విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్‌శర్మ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. భక్తాదులకు ఉచిత వసతితో పాటు భోజన సౌకర్యాలు మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నారాయణ హృదయ పారాయణం లక్ష్మీనారాయణ హోమం, సత్యనారాయణవ్రతం, ఆలయ వేద పండితులు నిర్వహించారు. సాయంత్రం ఆలయ మాడవీధుల్లో గరుడోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.

## ఖోఖో పోటీల్లో వేదవ్యాస విద్యార్థులకు బంగారు పతకాలు



ప్రొద్దుటూరు అర్బన్ జనవరి 02. ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణం నెహ్రూ రోడ్డులోని శ్రీ వేదవ్యాస డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు వివిధ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డుల పంట పండిస్తున్నారు. తాజాగా యోగివేమన విశ్వ విద్యాలయం నిర్వహించిన అంతర్ కళాశాలల ఖోఖో మహిళా విభాగం పోటీల్లో బంగారు పతకాలు సాధించి అందరి మన్ననలు పొందుతున్నారు. గత నెల 31న కడప యోగివేమన విశ్వవిద్యాలయం వేదికగా ఖోఖో పోటీలు జరిగాయి. ఇందులో జిల్లాలోని 7 కళాశాలకు చెందిన సుమారు వందకు పైగా క్రీడాకారులు పాల్గొ న్నారు. ఇందులో వేదవ్యాస డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు షిరీష, నాగన వీన, హరిచందన, ధనలక్ష్మి, పురందరే శ్వరి, ప్రవిలిక, పావని, లలిత, సుచరిత, వైష్ణవి, నాగలక్ష్మి, తస్లీమ్, అమృత వర్షిణి, కరిష్మాలు బంగారు పతకాలతో పాటు సర్టిఫికెట్లు, రూ.5 వేలు నగదు బహుమతి సాధించారు. అనంతరం అంతర్ యూనివర్సిటీ స్థాయిలో జరిగే పోటీలకు షిరీష, నాగనవీన, హరిచందన, ధన లక్ష్మి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ లింగారెడ్డి నాగేశ్వర రెడ్డి, అధ్యక్షుడు జి. సుదర్శనరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ రామలక్ష్మిరెడ్డి, నాగరాజు, అధ్యాపకులు విజేతలను అభినందించారు.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

## ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు

## తెల్లవారుజాము నుండే స్వామివారిని దర్శించుకున్న భక్తులు

## వైభవంగా స్వామివారి గ్రామోత్సవం

**బద్వేలు అర్బన్, జనవరి 02 ప్రభాతవార్త :**

ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయాంజనేయ స్వామి దేవస్థానంలో సోమవారం తెల్లవారుజాము నుండే వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామిని తెల్లవారుజాము నుండే భక్తులందరూ ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. తెలుగు వారికి అత్యంత ప్రీతికరమైన తొలి ఏకాదశి సందర్భంగా పట్టణ, పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులందరూ తరలివచ్చి భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకట రమణ, సెక్రటరి గొడిసిపాటి అంకయ్య, మేనేజర్ మాడపూరు వెంకట రమణ, నిమ్మకాయల గంగిరెడ్డి, పెంచల్ రెడ్డితో పాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు ముందస్తుగా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం పట్ల పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ముక్కోటి విశిష్టత గురించి భక్తులకు ఆలయ పూజారి వీరేశాచార్యులు, మురళీ స్వామి వివరించారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యేక బ్యాండు మేళతాళాలతో వైభవంగా నిర్వహించారు. గ్రామోత్సవంలో పలువురు భక్తులు స్వామివారికి నీరు వారుపోసి అడుగడుగునా కొబ్బరి కాయలు సమర్పించుకొని భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సత్యనారాయణ, పత్తిరాజా



గారి శ్రీనివాసులు, కుప్పం సుధాకర్, సతీమణి దాక్షాయణి దేవి, కొలిశెట్టి సత్యనారాయణ, సత్యా టౌన్‌షిప్ సుబ్బారావు, ఆడిటర్ గండికోట శివ కుమార్, బచ్చు సురేష్ బాబు, మెంటా వెంకట నాగేశ్వరరావు, గొడిసిపాటి రుక్మిణి, వల్లంకొండు ధనలక్ష్మీ, అరవ నాగరత్నమ్మ, సిరిగిరి మునెయ్య, మెంటా వెంకట కృష్ణ, పత్తి సూర్యప్రభ, దొంతంశెట్టి జయ కుమార్, పత్తి రాఘవేంద్రరావుతో పాటు, ఆలయ సిబ్బంది మాడపూరు హరి, వల్లంకొండు గోపాల్, అనీత్, చీదెళ్ళ సాయి, బంటు, బండారు సురేష్ బాబు, భార్గవ్, సుదర్శన్, ఒలేటి సురేంద్రతో పాటు పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## కాలమానిని ఆవిష్కరణ



**పుల్లంపేట, జనవరి 2 ప్రభాతవార్త**

రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ 2023 సంవత్సరం కాలమానిని పివిజిపల్లె ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణవేణి, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర కార్యదర్శి గంగనపల్లె వెంకటరమణలు కలిసి వీటిని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డిప్రసాద్, శివశంకర్‌రాజు, సుజిత, భారతి, నూకల చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తజనంతో పోటెత్తిన వైష్ణవ ఆలయాలు

**నందలూరు, జనవరి 2 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లాలోని నందలూరు మండలంలో గల ప్రసిద్ధిగాంచిన వైష్ణవ ఆలయం శ్రీసౌమ్యనాథస్వామి ఆలయంనకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. వైకుంఠద్వారం (ఉత్తర ద్వారం) నుండి స్వామిని దర్శించుకొంటే శుభ ఫలితాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. గోవిందనామాలతో ఆలయం దద్దరిల్లింది. సుమారు లక్ష నుంచి 2 లక్షల మంది భక్తులు వచ్చి ఉంటారని టిటిడి ఆలయ అధికారి దిలీప్ అన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, స్వామివారి తీర్థ ప్రసాదాలకు ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఈ సౌమ్యనాథస్వామి అన్నదాన ట్రస్టు ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ట్రస్టు అధ్యక్షులు యెద్దల సుబ్బరాయుడు, కోశాధికారి చక్రాల రామసుబ్బన్నలు తెలిపారు.



## శ్రీవారిని దర్శించుకున్న పలువురు నాయకులు



స్వామివారిని దర్శించుకుంటున్న ఏపి సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ సుందరరామి రెడ్డి కుటుంబ సభ్యులు.

**బద్వేలు అర్బన్, జనవరి 02 ప్రభాతవార్త :**

ముక్కోటి ఏకాదశి సందర్భంగా పలు వైష్ణవ ఆలయాలలో సోమవారం స్వామివారికి వివిధ రకాల విశేష పూజలు నిర్వహించడం జరిగింది. తెల్లవారుజామున వైకుంఠ ద్వార దర్శనం ద్వారా ఏపీ సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామి రెడ్డి, ఆడిటర్ గండికోట శివ కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు సముద్రాల సుబ్బారావు, అమ్మవారిశాల కమిటీ సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, మహాలక్ష్మీదేవి అమ్మవారి విగ్రహ దాత ఆవుల కృష్ణ కిషోర్, న్యాయవాది మురళీ, ఆలయానికి 8 సంవత్సరాల నుండి మహా నైవేద్యానికి బియ్యంకు సహకరించిన మాలేపాటి సురేష్ బాబు కుటుంబ సభ్యులతో పాటు పలువురు నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు, భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ నిర్వాహకులు సాదరంగా ఆహ్వానం పలికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువా, పూలమాలలతో సత్కరించి శ్రీవారి ప్రసాదాలను అందజేయడం జరిగింది.



మాలేపాటి సురేష్ కుటుంబ సభ్యులను ఆశీర్వదిస్తున్న వేద పండితులు.

## వైకుంఠ ఏకాదశి నాడు శ్రీలక్ష్మీ నారాయణ స్వాములను దర్శించుకున్న భక్తులు



**కడప కార్పొరేషన్, జనవరి 2, ప్రభాతవార్త:**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీలక్ష్మీ నారాయణ స్వామిని ఉత్తర ద్వారం గుండా వెళ్లి భక్తులు దర్శనం చేసుకున్నారు. సోమవారం కడప గాండ్లవీధిలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశిని ఘనంగా నిర్వహించామని ఆలయ సెక్రటరీ కొర్లకుంట కిశోర్‌కుమార్, అర్చకులు తాటిపాటి హరినాథ్‌శర్మలు పేర్కొన్నారు. స్వామి వారిని విశేషంగా అలంకరించినట్లు తెలిపారు. పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించామన్నారు. ఇందుకు సహకరించిన మహిళా మండలి వారికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆందోళన చేపట్టిన హిందూ సంఘాలు




**కడప కార్పొరేషన్, జనవరి 2, ప్రభాతవార్త:**

అయ్యప్ప స్వామి దేవి దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలంగాణ రాష్ట్రం చెందిన బైరీ నగేష్‌ను కఠినంగా శిక్షించాలని హిందూ చైతన్య వేదిక సభ్యులు డిమాండ్ చేశారు. హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం కడప నగరంలోని హెచ్‌పీ హిందూ సంస్థలు, అయ్యప్ప స్వాములు, భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం కడప తహసీల్దార్ శివరామిరెడ్డి, వన్‌టౌన్ ఎస్సై నారాయణలకు వినతిపత్రం సమర్పించారు.

## అంగరంగ వైభవంగా దశావతార వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**చిన్నమండెం.జనవరి 02 ప్రభాతవార్త**



మండలంలోని చాకిబండ గ్రామ కస్పాలో ఉన్న ప్రాచీన కాలంలో ప్రతిష్ఠించిన దశావతార వెంకటేశ్వర స్వామి కళ్యాణం సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంగరంగ వైభవంగా మాజీ మండల ఉపాధ్యక్షుడు బయారెడ్డి అతని కుమారులు ఆధ్వర్యంలో నిర్వహించారు. చాలా కాలం నుంచి అభివృద్ధికి నోచుకోని ఈ ఆలయాన్ని వారు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. చుట్టూ ప్రహరీ గోడ కట్టించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేలాది మంది భక్తులు మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం అర్చకులు మంత్రోత్సరణాల మధ్య నిర్వహించారు. ఈ కళ్యాణానికి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి ముఖ్య అతి ధిగా విచ్చేసి పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి : విఆర్‌డిఎస్ సురేంద్రారెడ్డి

**వీరబల్లి.జనవరి 02 ప్రభాతవార్త**



విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విఆర్‌డిఎస్ సురేంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రతిఏటా సంక్రాంతిని పురస్కరించుకుని క్రికెట్ ఆడే యువకులను విఆర్‌డిఎస్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం అధికంగా ఉంటుంది కానీ వారి నైపుణ్యాలను బహిర్గతం చేసుకోలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాతలు కూడా క్రీడాకారులను ఆదుకోవడానికి ముందుకు రావాలన్నారు. ఆయన వెంట తుమ్మల రమేష్, క్రీడాకారులు మస్తాన్, హరి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతమైనది దైవభక్తే : మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి



**రామాపురం.జనవరి 02 ప్రభాతవార్త**

అనంతమైనది పవిత్రమైనది దైవభక్తికి మరొకటి సాటిరాదని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి అన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా కమ్మారాయుని గుట్టలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలలో పాల్గొని శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణువు, మహా గణపతి, ద్వజస్థంబానికి జ్యోతిర్లి ంగాలకు విశేషంగా పూజలు వేద పండితుల ఆధ్వర్యంలో వైకుంఠద్వారా దర్శనం చేసుకున్నారు. ఆలయ చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి కుమ్మరపల్లి సర్పంచ్ భారతిలు సాధనంగా ఆలయంలోకి వేద పండితులతో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో కంబారాయుని గుట్టపైన వెలసిన శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణు ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం ద్వాదశ జ్యోతిర్లింగ సైవక్షేత్రం కోనేరు అక్కదేవతల గుడి ఇన్ని ఉండడం మహా విశేషం అన్నారు. వారితో పాటు మాజీ మండల అధ్యక్షులు గడికోట ప్రభాకర్‌రెడ్డి, రవిరాజు, సూరం వెంకటసుబ్బారెడ్డి, కనపర్తి చెన్నారెడ్డి, చిట్లూరు సర్పంచ్ హరినాధరెడ్డి, కాంట్రాక్టర్ రామాంజనేయరెడ్డి, తదితరులు వైకుంఠద్వారం స్వామిని దర్శించుకున్నారు. మంగళవారం మూడవరోజు దీక్ష హోమం లక్ష్మీనారాయణ హోమాలు పూర్ణవృత్తి ఉద్వాసన శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణు దివ్య కళ్యాణ మహోత్సవము ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అలాగే సుదర్శన చక్రతలవ చక్రస్నానం కూడా కోనేటిలో నిర్వహిస్తారని తెలిపారు.

## పంట సాగుదారు హక్కు పత్రం పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

**రాయచోటి.జనవరి 02 ప్రభాతవార్త**



సోమవారం జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో పంట సాగుదారు హక్కుపత్రం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులుకు కల్పించే ప్రయోజనాలను సిసిఆర్సి పత్రం పొందే విధానము యజమానులకు భరోసా మొదలయిన విషయాలన్నీ పోస్టర్స్ ద్వారా ముద్రించి కౌలు రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ పత్రం అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోని నోటీస్ బోర్డులలో ఏరా ్పటు చేయాలని వ్యవసాయ అధికారులకు కలెక్టర్ తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలు రైతులకు వైఎస్సార్‌సిపి రైతు భరోసా కింద ప్రతి ఏడాది 13500 రూపాయలు పెట్టుబడి సాయం ఇవ్వడం జరుగుతోందన్నారు. వ్యవసాయశాఖ ద్వారా రాయితీ పై నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వ్యవసాయ పనిముట్లు కౌలు రైతులకు ఇవ్వ దం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో సత్యనారాయణ, వ్యవసా య శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి రవీంద్రబాబు, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్,

## దేవరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయంలో హరితవనం ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన ఐసిఐసిఐ ఫౌండేషన్



**సంబేపల్లి.జనవరి 02 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా ప్రసిద్దిగాంచిన సంబేపల్లిలోని శ్రీదేవరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయంలో హరితవనం ఏర్పాటుకు ఐసిఐసిఐ ఫౌండేషన్ శ్రీకారం చుట్టింది. వందలాది పలు రకాల మొక్కలను ఉచితంగా అందజేశారు. సోమవారం ఆలయ ముఖ ద్వారంలో తహశీల్దార్ మహేశ్వరి భాయి, ఎస్ఐ షరీఫ్, ఐసిఐసిఐ ప్రాజెక్ట్ అభివృద్ధి అధికారి రాజేశ్వరి, మండల నాయకులు వివి ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ అంచల రామచంద్ర, ఆలయ కమిటి అధ్యక్షుడు మునగా మురళీ స్వామి, ఈవో కొండారెడ్డి, కమిటి సభ్యులు గడికోట చంద్రశేఖర్‌రెడ్డిలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మహేశ్వరి భాయి మాట్లాడుతూ మహిమాన్విత శ్రీ దేవరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయంలో వందలాది మొక్కలు నాటడం దా ్వరా ఆలయం పచ్చని వాతావరణం నెలకొంటుందన్నారు. ఎస్ఐ షరీఫ్ మాట్లాడుతూ ఐసిఐసిఐ ఫౌండేషన్ సేవలు అభినందనీయమన్నారు. మొక్కలు నాటడానికి రాయచోటి ఎగువ అబ్బవరం మాజీ కౌన్సిలర్ ఆనందరెడ్డి, మిట్టావాండ్లపల్లి విల్వపతిరెడ్డి, కురబ కార్పోరేషన్ డైరెక్టర్ రమణ, వివి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ అంచల రామచంద్ర, కమిటి సభ్యులు గడికోట చంద్రశేఖర్‌రెడ్డి, ముంగర కాళిదాసు చక్రవర్తి, పెద్దినేనికాల్వ ప్రసాద్‌రెడ్డిలు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌వో నాగేశ్వరి, హెడ్‌కానిస్టేబుల్ వెంకటసుబ్బయ్య, సుబ్బయ్య, విశ్రాంత హైకోర్టు ఉద్యోగి కిన్నెర ఖగేంద్రరాజు, ఐసిఐసిఐ కమ్యూనిటి ఫెసిలేటర్‌లు అనూష, సుప్రియ, ధరణీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ ఫలితాలలో మెరిసిన శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు



**రాయచోట, జనవరి 02 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం రెండవ సెమిష్టర్ ఫలితాల యందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్షిటి స్థాయిలో అత్యధిక శాతం మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా.యం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎప్పటిలాగే ప్రథమ సంవత్సరం ఫలితాలు యందు కూడా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్షిటి పరిధిలో కళాశాలను అగ్రస్థానంలో నిలబెట్టారని తెలియజేస్తూ విద్యార్థిని విద్యార్థులను మరియు కళాశాల అధ్యాపకులును అభినందించారు. ప్రథమ సంవత్సరం రెండవ సెమిష్టర్ ఫలితాలలో కంప్యూటర్ సైన్స్ అంబ్ ఇంజనీరింగ్ విభాగంలో పి.యువ క్రిష్ణ 89.79 శాతంతో మొదటి ర్యాంక్, డి.సాయికుమారి 89.27శాతంతో రెండవ ర్యాంక్, టి.నీరజ 86.80 శాతంతో మూడవ రా ్యంక్, మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుంచి షేక్ రెడ్డి అబ్దుల్లా 84.78 శాతంతో మొదటి ర్యాంక్, పి.అనిత 84.55 శాతంతో రెండవ ర్యాంక్ మరియు పి.యశ ్వంత్ 84.44 శాతంతో మూడవ ర్యాంక్ సాధించారని తెలిపారు. ఫలితాల యందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డా.వి.బాలాజి, సైన్స్ అండ్ హ్యూమానిటిస్ విభాగాధిపతి డా.ఎన్.నాగేంద్ర, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి శ్రీ శుభహాన్, ఎలక్ట్రానిక్ట్ అండ్ కమ్యునికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి చంద్రశేఖర్ వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.

## వైకుంఠ ద్వార దర్శనానికి బారులు తీరిన భక్తులు

**పులివెందుల, జనవరి 2, ప్రభాతవార్త :**



వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని సోమవారం పులివెందులలోని ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. వేంకటేశ్వరస్వామి ఆలయం, లక్ష్మినరసింహస్వామి ఆలయం, రంగనాథస్వామి ఆలయం, అమ్మవారిశాలల్లో వైకుంఠ ద్వారాలను ఏర్పాటు చేశారు. భక్తులు ద్వారాల గుండా బయటకు వెళ్లి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. తెల్లవారుజామున 3.00గంటల నుండి వైకుంఠ ద్వార దర్శనం కల్పించారు. బండలాగుడు పోటీలు నిర్వహణ : ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉలిమెళ్లలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఎద్దుల పోటీలను మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలలో మోట్నూతలపల్లెకు చెందిన కొప్పల సూర్యనారాయణ ఎద్దులు ప్రథమ స్థానంలో నిలిచాయి.

## ఘనంగా ముగిసిన మహిమాన్వితుడు శ్రీ లక్ష్మీణార్యుల ఆరాధనోత్సవాలు

**రామాపురం.జనవరి 02 ప్రభాతవార్త**

రామాపురం మండల కేంద్రంలో వెలసియున్న శ్రీకేవలానంద లక్ష్మీణార్యుల స్వామీజి వారి వార్షిక ఆరాధనోత్సవాలు మంగళవారం ఉదయానికి ఘనంగా ముగిశాయి. మహిమాన్వితుడుగా 63 సంవత్సరాల నుంచి పూజలు అందుకుంటూ రాయలసీమ భక్తులు హృదయాలలో చిరస్థాయిగా స్వామీజి నిలిచారని భక్తులు కొనియాడారు. ఎంతోమందికి నేటికి సాంత్వన లభిస్తోందనేది భక్తుల విశ్వాసం. భక్తులు అఖండ భజనలు చేశారు. వైభవోపేతంగా సాధుజెండా ప్రదర్శన బి.రాచపల్లి నుంచి చాందిని బండి ద్వారా స్వామీజి వారి ఊరేగింపు బాణసంచా, మంగళవాయిద్యాలు నడుమ నిర ్వహించారు. గురుపూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. టీటీడి ధర్మ ప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్‌ల వారు హరికథలు, భక్తి గీతాలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పీఠాధిపతి స్వామి చిన్మాయానంద ఆధ్వర్యంలో ఆరాధనోత్సవాలు జరిగాయి. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఉదయాన్నే ఆశ్రమాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. రామాపురం జడ్పిటిసి మాసన వెంకటరమణ, లక్కిరెడ్డిపల్లి ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిపి రెడ్డెయ్య, గంగమ్మదేవస్థానం కమిటి చైర్మన్ నరసింహారెడ్డి, మార్కెట్‌కమిటి చైర్మన్ విశ్వనాధరెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు మారుపేరు ఎన్‌సిసి

### అర్బన్ సిఐ సుధాకర్‌రెడ్డి

**రాయచోటి టౌన్.జనవరి 02 ప్రభాతవార్త**



క్రమశిక్షణకు మారుపేరు ఎన్‌సిసి అని రాయచోటిపట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని నేతాజి సర్కిల్ దగ్గర ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి చేతులు మీదుగా సర్టిఫికేట్‌లను అందజేశారు. అనంతరం సిఐ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించి వారిని రేపటి సైనికులుగా విద్యావేత్తలుగా మరియు చక్కటి భావిభారత పౌరులుగా ఎదగడానికి ఎన్‌సిసి కోర్సు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అలాగే కష్టపడి పనిచేసే తత్వాన్ని విద్యార్థులకు అలవాటు చేస్తుందని వారు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్‌సిసి కోర్సు విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించడంతో పాటు దేశం పట్ల వారి బాధ్యతలను తెలియజేస్తుందన్నారు. పిఆర్‌టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్‌సిసి కోర్సు ఓవరం లాంటిదని క్రమశిక్షణ కలిగిన భావిభారత పౌరులను నిర్మించడంలో ఎన్‌సిసి కోర్సు పాత్ర విశిష్టమైనదిగా పేర్కొన్నారు. ఎన్‌సిసి కోర్సు ఆఫీసర్ ఖాదర్‌బాష మాట్లాడుతూ ఎన్‌సిసి కోర్సు విద్యార్థులకు ఎంతో విలువైనదని విద్య ఉపాధి రంగాల్లో ఒక శాతం రిజర్వేషన్లఉ అందజేయడమే కాక విద్యార్థుల్లో శారీరక మానసిక వికాసానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అవ్వాతాతల ఆనందమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

**గాలివీడు.జనవరి 02 ప్రభాతవార్త**



అవ్వాతాతల ఆనందమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి జల్లా సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గాలివీడు మండలానికి మంజూరయిన నూతన పెన్షన్‌ల పంపిణీలో వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్‌లతో కలిసి ఎంపిపి పాల్గొన్నారు. ఎంపిడివో శేఖర నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సిపి పేదల పక్ష పార్టీ అని అన్నారు. ఒక పెన్షన్ కూడా తొలగించకుండా కొత్తపెన్షన్‌లను మంజూరు చేసి ఈ ప్రభుత్వం పేదల పక్షపాతి అని నిరూపించారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన ్నప్పుడు ఒకరు చనిపోతే కాని మరొకరికి పెన్షన్ ఇచ్చేవారుకాదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి సంవత్సరానికి 250 రూపాయలు పెంచుతూ పోతున్నారన్నారు. చంద్రబాబు దిగిపోయేనాటికి రాష్ట్రంలో 39లక్షల పెన్షన్‌లు మాత్రమే ఉన్నాయని, ఇప్పుడు జగన్‌పాలనలో 68.50 లక్షల పెన్షన్‌లను పంపిణీ చేస్తున్నారన్నారు. చంద్రబాబు ప్రజల సంక్షేమం, అభివృద్ధి ముఖ్యంకాదని పబ్లిసిటి ముఖ్యంగా ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్‌చినబాబు కబర్దార్

### మండల వైసిపి నాయకులు హెచ్చరిక

**కురబలకోట, జనవరి 2 ప్రభాతవార్త:**



పెద్దరెడ్డి కుటుంబాన్ని స్థాయికి మించి అవాక్కులు చవాక్కులు మాట్లాడితే సహించేది లేదని టిడిపి రాష్ట్ర యువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబును రాష్ట్ర పద్మశాలి సంఘం డైరెక్టర్ సురేంద్రనాథ్, ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, నల్లపరెడ్డి సోమిరెడ్డిలు హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రమైన కురబలకోటలో స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, ప్యానల్‌స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, తంబళ్ళపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిని శ్రీరామ్‌చినబాబు నోటికి వచ్చినట్లు మాట్లాడడం భావ్యం కాదని తెలిపారు. స్థానికి మరిచి మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. 40ఏళ్ళ రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబునాయడు చిత్తూరుజిల్లాలో టిడిపి ఏకైక సీటుతో సర్థిపిచ్చుకొన్న మీరు రాజకీయాల గురించా మాట్లాడడం సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. శ్రీరామచినబాబు చేనేత మగ్గాల కుంభకోణాల్లో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. చంద్రబాబు స భలో మొన్న 8మంది మృతి చెందితే, నెన్న ముగ్గురు మరణించారని దీనికి మీరేమి సమాదానం చెబుతారని వారు చినబాబును నిలదీశారు. చంద్రబాబుహాయంలో 39లక్షల ఫించన్లు రూ.1000ల చొప్పున ఇస్తే సిఎం జగన్ రెట్టింపు 63లక్షలు ఫించన్లు రూ.2750ల చొప్పున ప్రతినెల 1వ తారీఖునే ఇంటిముంగిటకే ఫించన్లు పంపిణీ చేసిన ఘనత వైసిపిదే అన్నారు. మొదట విడతలో 33లక్షలు గృహాలు మంజూరు చేసి ఇటీవల వేలాది గృహాలు గృహప్రవేశాలు చేశారని, వాడవాడలా సిసిరోడ్లు మురకికాలువలు, పాఠశాలల అభివృద్ధి, తదితర సంక్షేమ పథకాలు మీ కండ్లకు కనపడలేదా. అభివృద్ధి అంటే ఏంటో ఒక్కసారి పల్లెలకు విచ్చేస్తే మీకు చూపిస్తామని వారు సవాళ్ళు విసిరారు. శ్రీరామచిన్నబాబు స్థాయికి మించి మాట్లాడితే వైసిపి కార్యకర్తలే తగిన శాస్త్రీ, బుద్ది చెప్పే సమయం ఆసన్నమైందని వారు హెచ్చరించారు. స్థానికి మించి నోరుజారితే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మైనార్టీ నాయకులు హసన్‌వల్లీ, వి.ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.